26 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 232 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## మహిళా సాధికారత దిశగా భారత్ అడుగులు..

- ఆర్థిక వ్యవస్థకు రైతులే మూలస్తంభాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



# రైతు చెంతకే 'భూధార్'.. సర్వే వ్యవస్థలో విప్లవం

క్షేత్రస్థాయిలోకి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

పాత పద్ధతులకు స్వస్తి.. ఆధునిక 'రోవర్స్'తో కొలతలు

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**ఖమ్మం వెలుతురు జనవరి 25:**

భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించాం" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు.

### ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని,



ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

### అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

హైదరాబాద్ నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి ఫర్నిచర్ మాల్ అగ్నిప్రమాదం అత్యంత విషాదకరం

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**

నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ మాల్‌లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి

## తెలంగాణలో పోలీసు అధికారుల బదిలీలు .. కొత్తగూడెం డీఎస్పీగా ఆదినారాయణ




**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏసీపీ, డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలో సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న

## ఈ పురస్కారాలు రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి

- తెలంగాణకు చెందిన ఏడుగురు ప్రముఖులకు పద్మశ్రీ పురస్కారాలు
- విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- విభిన్న రంగాల్లోని ప్రతిభకు గుర్తింపు రావడం గర్వకారణమన్న కేటీఆర్
- క్షేత్రస్థాయిలో పనిచేసే వారిని గుర్తించడం అభినందనీయం అని ప్రశంస
- మామిడి రామారెడ్డికి మరణానంతరం పద్మశ్రీ రావడంపై హర్షం



**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**

కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గానూ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాల్లో తెలంగాణకు చెందిన ఏడుగురు ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు లభించడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హర్షం వ్యక్తం

## మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్

- యూఏఈ 'ఫ్యామిలీ ఇయర్' కార్యక్రమాన్ని ప్రశంసించిన ప్రధాని మోదీ
- ఇది భారత కుటుంబ వ్యవస్థతో సమానమని వ్యాఖ్య
- మన్ కీ బాత్‌లో గుజరాత్‌లోని చందంకి గ్రామ ప్రస్తావన
- గ్రామంలోని సామూహిక వంటగది వల్లే ఇళ్లలో వంట చేయరని వెల్లడి



**ఢిల్లీ వెలుతురు జనవరి 25:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) చేపట్టిన 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ' కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇది భారతీయ కుటుంబ విలువలకు అద్దం పడుతోందని, కుటుంబ బంధాలను బలోపేతం చేసే గొప్ప చొరవ అని కొనియాడారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కుటుంబ వ్యవస్థలకు లభిస్తున్న గౌరవాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని గుజరాత్‌లోని చందంకి గ్రామంలో ఉన్న ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని ఉదహరించారు. ఆ గ్రామంలోని ప్రజలు, ముఖ్యంగా పెద్దవారు తమ ఇళ్లలో వంట చేయరని, గ్రామంలోని సామూహిక వంటశాల (కమ్యూనిటీ కిచెన్) ద్వారా అందరూ కలిసి భోజనం చేస్తారని వివరించారు. ఈ విధానం ప్రజల మధ్య ఐక్యతను, కుటుంబ భావనను పెంపొందిస్తోందని మోదీ అన్నారు. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్‌తో జరిగిన సంభాషణను ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2026వ సంవత్సరాన్ని యూఏఈ 'ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ'గా ప్రకటించిందని ఆయన తనతో చెప్పినట్లు మోదీ తెలిపారు. ప్రజల మధ్య సామరస్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని యూఏఈ అధ్యక్షుడు వివరించినట్లు పేర్కొన్నారు. యూఏఈ చేపట్టిన ఈ కార్యక్రమం నిజంగా ప్రశంసనీయమని మోదీ పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక, సాంస్కృతిక విలువలపై ఇరు దేశాల మధ్య చర్చలు జరగడం భారత్-యూఏఈ బలమైన సంబంధాలకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన యూఏఈ.. కుటుంబ బంధాలే దేశానికి పునాది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)

## మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్



- సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్

**నాందేడ్ వెలుతురు జనవరి 25:**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం.. ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు



**ఉండవల్లి వెలుతురు జనవరి 25:**

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ

## ఏపీ నుంచి నలుగురికి, తెలంగాణ నుంచి ఏడుగురికి పద్మ అవార్డులు



**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఐదుగురిని పద్మ విభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. మొత్తంగా 131 మందిని పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి 11 మందిని పద్మ పురస్కారాలు వరించాయి. ఏపీ నుంచి నలుగురు, తెలంగాణ నుంచి ఏడుగురు పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు. రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వారు ఈ పురస్కారాలు అందుకోనున్నారు.

# బీఆర్ఎస్,10 సం:లో జాదవ్ సార్ యాది లేదు..ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే ఫార్ములానా....!



**మన్నారం నాగరాజు.**
**T.U.F. ఉపాధ్యక్షుడు.**

కేశవరావు జాధవ్ ఒక మహోన్నత వ్యక్తిత్వం కలి గిన, విద్యావేత్తగా, ఉద్యమ నేతగా వెలిసిన మహనీయుడు. ఆయన తన జీవితాన్ని పూర్తిగా తెలం గాణ రాష్ట్ర సాధనకే అంకితమిచ్చారు. వ్యక్తిగత లాభన ష్టాల గురించి ఆలోచించకుండా, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వారిలో ముందు వరుసలో నిలిచారు.ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ గారు విద్యారం గంలో అగ్రగామిగా కొనసాగారు. ఉస్మానియా యూని వర్సిటీలో ప్రొఫెసర్గా పనిచేసిన ఆయన, తెలంగాణకు అన్యాయం జరుగుతోందని చాలా తొందరగా గుర్తిం చారు. విద్యార్థుల్లో రాష్ట్ర గౌరవం, హక్కుల పట్ల చైతన్యం కలిగించడమే కాక, ఉద్యమంలో పాల్గొనడా నికి వారికి బలాన్నిచ్చారు. తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరగాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని ఆయన అప్పటికే అర్థం చేసుకున్నారు. ఈ ఆలోచనతోనే 1969 ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొన్నారు. పుట్టిన తేదీ. 27 జనవరి 1933 ఇక ఆయన ఉస్మానియా విశ్వవిద్యా లయంలో ఇంగ్లీష్ విభాగంలో ప్రొఫెసర్గా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్య క్షుడిగా సేవలందించారు. పీపుల్స్ యూనియన్ ఫర్సివిల్ లిబర్టీన్ (పీయూసీఎల్) సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో పాత్ర1969 ఉద్యమంలో మొదటి తెలంగాణ ఉద్యమం లోచురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ సమయంలో 17 సార్లు అరెస్టయ్యారు. మొత్తం రెండు సంవత్సరాలు జైలులో గడిపారు. 1963లో నిజాం కాలేజీలో విద్యా రిగా ఉన్నప్పుడు ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో 2001లో కీలక పాత్ర పోషించారు. అలాగే తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ అని ఒక వేదికను పెట్టి ఆ సంస్థకు చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా విమలక్క దిలీప్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ, భీమ్ భరత్, మన్నారం నాగరాజు, శ్రీధర్ ధర్మాసనం, సోగారా బేగం, ఇంకా అనేకమంది ఉద్యమకారులు 17 తెలంగాణ ఉద్యమ సంస్థలను, రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, అనేకమంది ప్రముఖులతో కలిసి పనిచేశారు. తెలంగాణ జన పరిషత్ కన్వీనర్గా సేవలందించారు. మావోయిస్టులతో సంభాషణ ద్వారా హింసను ముగించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. Mr. Telangana అనే పేరుతో తనను స్వయంగా పిలుచుకున్నారు. రామమనోహర్ లోహియా పై రచనలు: Lohia in his Words ` A Collection of Quotations from the Writings of Dr. Lohia అనే పుస్తకాలను రచించారు. New Mankind అనే పత్రికను 4-6 సంవత్సరాలు, Olympus అనే పత్రికను దాదాపు 10 సంవత్సరాలు నిర్వ హించారు. 2018 జూన్ 16న హైదరాబాద్లో స్వల్ప అనారోగ్యంతో 86 ఏళ్ల వయసులో మరణించారు. ఆయన అంత్యక్రియలు ఆర్య సమాజ సంప్రదాయంలో, పెద్ద కుమార్తె చేతుల మీదుగా జరిగాయి. ప్రొఫెసర్ కేశ వరావు జాదవ్, తెలంగాణ రాష్ట్ర సాధనలో తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు. ఆయన రచయితగా, చింతన కర్తగా, ప్రసంగకర్తగా ఉద్యమానికిస్ఫూర్తినిచ్చారు. ఆయన ప్రసంగాలు ప్రజల్లో అవగా హన పెంపొందించడంతో పాటు, యువతలో ఉద్యమ భావజాలాన్ని రగిలించాయి. తెలంగాణకు ప్రత్యేకంగా భాష, సంస్కృతి, జీవన విధానం ఉన్నా యన్న విషయాన్ని బలంగా ఉద్ఘాటించారు. ఈ విశే పాలను అర్థం చేసుకునేలా చాలామందికి దారి చూపించారు. ప్రొఫెసర్ జాదవ్ ప్రత్యేక రాష్ట్ర ఆవ శ్యకతను వివిధ వేదికల్లో నిగూఢంగా వివరించారు. సమాఖ్య వ్యవస్థలో తెలంగాణకు ఎలా అన్యాయం జరుగుతోందో ఆయన స్పష్టంగా వివరించే దారిలో ఉద్యమాన్ని మలిచారు. తెలంగాణ మాతను మానవ రూపంలో ఊహించి ఆయన చేసిన ప్రసంగాలు ప్రజ లను రోదింపజేశాయి. ఆయన సమాజంపై కలిగిం చిన ప్రభావం అమోఘం.

ఇక అసలు విషయానికి వద్దాం:

ఉస్మానియా యూనివర్సిటీ అంటే కేవలం ఓ విద్యాసంస్థ కాదు, తెలంగాణ చరిత్రలోని ప్రతి కదలికకు, ప్రతి నినాదానికి, ప్రతి స్వప్నానికి గుండెస్థానం. ఈ నేలమీద నిలబడి మాట్లాడే ప్రతి నేతకు, ప్రతి మేధావికి, ప్రతి కార్యకర్తకు ఒక పెద్ద బాధ్యత ఉంది. ఈ నేల కోసం పోరాడినవారిని గుర్తించడం. మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి అదే వేదికపై నిలబడి తెలంగాణ యొక్క భవిష్యత్తు, విద్యాసంస్థల బాధ్యత, ప్రభుత్వ నిబద్ధత గురించి మాట్లాడారు. మాట్లాడటం తప్పు కాదు. మంచి విషయాలే. కానీ ఆ వేదికపై, ఈ రాష్ట్రం ఆత్మను మేల్కొలిపిన, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహామేధావి ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ పేరు ఒక్క క్షణం కూడా వినిపించకపోవడం, ఇదితెలంగాణ ప్రజల గుండెల్లో గాయమే.ఈ గాయం ఆ వ్యక్తికోసం కాదు, తెలంగాణ కోసం. ఎందుకంటే జాదవ్ సారు ఒక్క వ్యక్తి కాదు. ఆయన తెలంగాణ చైతన్యానికి బ్రహ్మ. తెలంగాణ ఆత్మకు రూపం. తెలంగాణ ఉద్యమం అనే బంగారు పుస్తకంలో మొదటి పేజీ ఆయనది. విద్యార్థుల్లోతెలంగాణ కోసం నిరసన, కోపం, ఆత్మగౌరవం ఎలా మేల్కొన్నాయో తెలుసుకోవాలంటే ఆ మూలం ఆయనగురించే చూపుతుంది.

ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాలిటీ, ప్రొఫెసర్లు, నిర్వాహకుల సమక్షంలో జరిగిన సభలో ఆయన పేరు లేకపోవడం సాధారణ పొరపాటు కాదుఽఅది ఉద్యమ చరిత్రకే చేసిన అన్యాయం.అది తెలంగాణఆత్మకే చేసిన ద్రోహం.

అది విద్యార్థుల త్యాగాలను మరచిన ఘాతుకం.

తెలంగాణ అంటే చరిత్ర. తెలంగాణ అంటే వేదన. తెలంగాణ అంటే శోషణకు వ్యతిరేకంగా ప్రజానికం చేసిన మహా పోరాటం. కానీ రాజకీయాలు తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్న తర్వాత ఆ చరిత్రను రాజకీయ లాభాల కోసం తొక్కేయడం మొదలైంది. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రెండు ప్రభుత్వాలు వచ్చాయి , బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్. ఈ రెండు ప్రభుత్వాలూ తెలంగాణ ఉద్యమాన్ని తమ సొంత ఆస్తిగా భావించాయి. ప్రజల ఉద్యమాన్ని తమ పార్టీ సంపత్తిగా మార్చుకుని, తెలంగాణ కోసం ప్రాణం పెట్టిన మేధావులను రెండో శ్రేణికి నెట్టేశాయి.

అదే నిర్లక్ష్యం మరోసారి కనిపించింది.ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సారు ఒక వ్యక్తి కాదు, ఒక యుగం. ఆయన ఉస్మానియా విద్యార్థులతో చేసిన ఉద్యమం ఆయన విద్యార్థి జీవితకాలపు ఆలోచనలతో మొదలై, 1969 నుంచి మలిదశ ఉద్యమం వరకూ సాగింది. తెలంగాణ కేవలం వనరుల అన్యాయం కాదు, అది ఐడెంటిటీ సమస్య అని స్పష్టంగా చెప్పిన విధంగా, తెలంగాణ భాషను, చరిత్రను, తెలంగాణ బతుకును విద్యార్థులకు బోధించిన తొలి ఆలోచనా మహర్షి. "నా భాషతెలంగాణ ఽ నా శ్వాసే తెలంగాణ అని గర్వంగా చెప్పిన వ్యక్తిని తెలంగాణ మరిచిపోతే, అదితెలంగాణ ప్రజల అపరాధం కాదు, అది అధికారాల అహంకారమే. నిన్నటి సభలోతెలంగాణ భవిష్యత్తును చర్చిస్తామని చెప్పిన ప్రొఫెసర్లు,తెలంగాణ విద్యార్థి ఉద్యమాలకు చరిత్రలో ప్రాణం పోసిన ఆ గురువు పేరును చెప్పకపోవడం తెలంగాణ విద్యావర్గం కూడా ఉద్యమ మూలాలను ఎక్కడో పోగొట్టుకుపోయిందనే విషాదాన్ని మన ముందుంచింది. విద్యార్థులే తెలంగాణ ఉద్యమానికి



ఇంజిన్ అయితే, జాదవ్ సారే ఆ ఇంజిన్‌లోని ఇంధనం. ఈ నిజాన్ని ప్రస్తుత తరానికి తెలియనివ్వాలనే ఉద్దేశపూర్వకమైన నిర్లక్ష్యమా ఇది? లేక తెలంగాణ ఉద్యమంలో రాజకీయం కాని పాత్రలను చరిత్ర నుంచి తొలగించే ప్రయత్నమా?

బిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమ మేధావులను గౌరవించడానికి ఒక్కరోజైనా ముందడుగు వేసిందా? తెలంగాణ భాష రోజా, బతుకమ్మ, సాంస్కృతిక కార్యక్రమాలకు డబ్బులు కేటాయించినా, తెలంగాణ కోసం జీవం పెట్టిన ఆలోచనా నాయకుల పేర్లను ఎక్కడైనా నిలబెట్టిందా?తెలంగాణ ఉద్యమం వచ్చిన తర్వాత రాష్ట్రం అసలు పెట్టుకోవాల్సిన సాంస్కృతిక బాధ్యతే మరిచిపోయింది. తెలంగాణ కోసం పోరాడినందుకే గౌరవించాల్సిన నలుగురు మేధావులలో ముందుగా ఉండాల్సిన పేరునే తొలగించింది.దీ=ూ తెలంగాణ రాష్ట్ర ఆత్మను తమ పార్టీ ప్రచారం కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేసింది. తెలంగాణ వచ్చినప్పుడు మొదటి గౌరవం తిరిగి కేవలం కేశవరావు జాదవ్ వంటి వారికే చెందాలి. కానీ ఆ గౌరవం ఇవ్వకుండా తెలంగాణ వచ్చిన తర్వాత మేధావుల మాటలను పట్టించుకోకుండా ముందు పెట్టింది.

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఆశగా వచ్చింది. కానీ నిన్నటి సభలో జరిగిన ఘటన చూస్తే,వాళ్ల దృష్టిలోతెలంగాణ ఉద్యమం ఇంకా రాజకీయ ప్రయోజనాలకే కొట్టిపారేయబడిన కథగా ఉన్నట్టే స్పష్టమవుతోంది. తెలంగాణ ఉద్యమానికి పునాది వేసిన ఉస్మానియా యూనివర్సిటీని, ఆ ఉద్యమానికి ప్రాణం పోసిన వారిని గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైంది.ఉద్యమం కాలంలో వేల మంది విద్యార్థులు జైలుకెళ్లారు. అనేక కుటుంబాలు రోడ్డుపాలయ్యాయి. సుమారు 1300 మంది ప్రాణాలే అర్పించారు. కానీ ఆ ఉద్యమానికి బుద్ధి ఇచ్చినవారు, దిశ చూపినవారు, తెలంగాణ అంటే ఏంటి అని ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా చేసినవారు,అలా యథేచ్ఛగా వేదికల నుంచి తొలగించబడితే, ఈ రాష్ట్రం భవిష్యత్తు నిజంగా ఎటు పోతుందో ఆలోచించాల్సిన పరిస్థితి.

ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సారు కేవలం రచయిత కాదు. ఆయన ప్రజా తత్వవేత్త. తెలంగాణ అంటే ఏమిటో పుస్తకాల ద్వారా, పాఠశాల గదుల్లో, సభల్లో, ఉద్యమాల్లో చెప్పిన గొప్ప ఆలోచకుడు. ఆయన తెలంగాణ ను ఒక పసి కూనని పెంచినట్టుగా ఎత్తుకుని పెంచాడు. తెలంగాణ భాషను అవమానించే వారిని వేదిక మీదే నిలదీసిన ధీశాలి. ఇవన్నీ తెలంగాణ మంత్రి వర్గాలకు, తెలంగాణ ముఖ్యమంత్రులకు గుర్తుకు రాకపోవడం ఎంత దురదృష్టకరమో చెప్పలేం.ఇప్పటికీ తెలంగాణ విశ్వవిద్యాలయాలు తమ గౌరవాన్ని పోగొట్టుకున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విశ్వవిద్యాలయాల పతనానికి కారణం నిధుల కొరత మాత్రమే కాదు, తెలంగాణ విద్యా వ్యవస్థ తన చరిత్రను, తన ఉద్యమ మూలాలను విడిచిపెట్టడమే. ఒక విశ్వవిద్యాలయం బలం కేవలం భవనాలు కావు. అవి బోధించే విలువలు, అవి కాపాడే చరిత్ర, అందించే ఆలోచనా సంపత్తి. ఆలోచనా సంపత్తి నిర్మించే వ్యక్తులు జాదవ్ సారు వంటి వారు. వారిని మరచితే విశ్వవిద్యాలయం ఎలా నిలబడగలదు?ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో తెలంగాణ చరిత్రను ముందుకు తీసుకెళ్తామని ప్రభుత్వ వర్గం చెబుతూ, అదే చరిత్రను నిర్మించిన వ్యక్తిని మాత్రం మరిచిపోవడం తెలంగాణ ప్రజలందరికీ అసహ్యం కలిగించింది. అభ్యర్థనగా కాదు, హెచ్చరికగా, ప్రజా కోపంగా తెలంగాణ మేధావులు, రచయితలు, దళిత-బహుజన సంఘాలు, విద్యార్థి సంఘాలు ఈ వ్యవహారాన్ని తేలిగ్గా తీసుకోబోమని చెబుతున్నాయి.ఒకవేళ తెలంగాణ ఉద్యమం కేవలం కేకలు, ర్యాలీలు, బంద్‌లు, నినాదాలు మాత్రమే అయితే అది ఇంత పెద్ద రాష్ట్రం అయ్యేది కాదు. తెలంగాణ మనుగడను అర్థం చేసుకున్న మేధావులు, తమ సొంత ప్రయోజనాలకు విరుద్ధమైనా తెలంగాణ కోసం నడిచిన ప్రజా తత్వవేత్తలు, విద్యార్థుల్లోతెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచిన గురువులు లేకుండాతెలంగాణ అసలు పుట్టేది కాదు.జాదవ్ సారు తెలంగాణ ఉద్యమానికి ఇచ్చిన సేవలను గౌరవించడానికి ప్రభుత్వం ఏ రోజు కేటాయించినా సరిపోదు. ఆయన తెలంగాణ కోసం చేసినది రోజులు, మాసాలు, సంవత్సరాలతో కాదు,ఒక తరం ఆలోచనలతో కొలవాలి.తెలంగాణ వచ్చిన తర్వాత ఆయన వంటి మహనీయులకు రాష్ట్రం ఇచ్చాల్సిన గౌరవం చాలా గొప్పది. కానీ ఏమైంది? తెలంగాణ వచ్చిన తర్వాత ఆయనను గౌరవించడానికి ఏ ప్రభుత్వానికీ సమయం దొరకలేదు. ఎదో ఒకరోజు, రాజకీయ అవసరం ఉన్నప్పుడు మాత్రమే తెలంగాణ మేధావుల పేర్లు మాట్లాడటం పరంపరగా మారిపోయింది.

ఈ నిర్లక్ష్యం తెలంగాణ ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ఉద్యమంలో భాగమైన వారు చెప్పకుండా చెప్పబోతున్నారు,"మీరు తెలంగాణనాయకులు కావచ్చు, కానీ తెలంగాణ ఆత్మగౌరవానికి కాపలా కట్టినవారు మేం. జాదవ్ సారు మా చరిత్ర. ఆయన పేరును స్మరించకపోతే, మీరు తెలంగాణవ కోసం చేసిన మాటలంతా ఖాళీ గాలిలో కలిసిపోతాయి."

జాదవ్ సారు గురించి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోవు. ఆయన పేరు తెలంగాణ మట్టి మీదే శిలాఫలకం. తెలంగాణ గుండెల్లో రాసిన శాసనం. ఆయన గురించి తెలంగాణ పిల్లలు నేర్చుకోవాల్సింది, తెలంగాణ పాఠ్యపుస్తకాలలో ఉండాల్సింది,తెలంగాణ రాజధాని హృదయంలో ఉండాల్సింది. అలాంటి మహానుభావి పేరును రాజకీయాలు ఇలా మరచిపోవడం, తెలంగాణ ఆత్మను అవమానించడం కంటే తక్కువ కాదు.

ప్రభుత్వాలు వస్తాయి, వెళ్తాయి. ముఖ్యమంత్రులు మారతారు. పార్టీలు మారతాయి. కానీ తెలంగాణ చరిత్ర మారదు. తెలంగాణ ఉద్యమం మారదు.తెలంగాణ ఆత్మను నిర్మించిన మేధావుల పేర్లు మారవు. తెలంగాణ చరిత్ర పుస్తకాలు వ్రాసే వారు రాజకీయ నాయకులు కాదు, తెలంగాణ భవిష్యత్తును నిర్మించే వారు విద్యార్థులు, మేధావులు, ప్రజలు.ప్రొఫెసర్ కేశవరావు జాదవ్‌ను మరిచిన సభ, తెలంగాణచరిత్రలో ఒక ఉదాహరణగా నిలుస్తుంది. "ప్రభుత్వాలు మరిచిపోయినా తెలంగాణ ప్రజలు గుర్తుంచుకుంటారు."కాబట్టి, ప్రభుత్వం ఏదైనా, పార్టీ ఏదైనా, ఈ రాష్ట్రం మొదట చేయాల్సింది, తెలంగాణ ఉద్యమ పితామహులను గౌరవించడమే. ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ పేరుతో పరిశోధనా కేంద్రాలు, గ్రంథాలయాలు,తెలంగాణ భాష అధ్యయన సంస్థలు, సాహిత్య పురస్కారాలు ఏర్పడాలి.తెలంగాణ విద్యార్థులు ఆయన ఆలోచనలను చదివి పెరగాలి. రాష్ట్ర సభల్లో ఆయన పేరును స్మరించి ప్రత్యేక సభలు ఏర్పాటు చేయాలి.తెలంగాణ ప్రభుత్వం తన తప్పును గుర్తించి క్షమాపణ చెప్పాలి,కనీసం మౌనం అయినా గౌరవప్రదమే.ఎందుకంటే, తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ఆలోచనకు సేవ చేసిన మేధావులను గౌరవించకపోతే, తెలంగాణ వచ్చిన ఉద్దేశమే నశిస్తుంది.జాదవ్ సారు పేరును ఎంత మర్చిపెట్టినా,తెలంగాణ ప్రజలు ఆయనను మరచిపోదు. ఇది తెలంగాణ మట్టికి ఉన్న గొప్పతనం. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన ఈ భూమి ఉన్నంత కాలం, ఆయనతెలంగాణ,ప్రజలు చెబుతున్న ఒక మాట ఒక "జాదవ్ సారు యాదికి రాకపోయినాడ మా యాదుల్లోనుంచి ఆయన్ని ఎవ్వరూ తీసేయలేరు." అంటున్న ప్రజలు, విద్యార్థులు ఉద్యమకారులు, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

*ప్రొ.కేశవరావు జాదవ్,జనవరి 27న, 93వ, జయంతి సందర్భంగాఆయనకు ఘనమైన నివాళి.*

## మహిళా సాధికారత దిశగా భారత్ అడుగులు..

**ఢిల్లీ వెలుతురు జనవరి 25:**

మహిళా సాధికారత సాధన దిశగా దేశం అడుగులు వేస్తోందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. విదేశీ పాలన సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు ప్రాణత్యాగం చేసిన వీరులకు ఆమె నివాళులర్పించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ఆదివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ చరిత్ర, ప్రగతిని వివరించారు. "భిన్నత్వంలో ఏకత్వం మన బలం. సమ్మిళిత వృద్ధి ద్వారానే దేశం ముందుకు సాగుతుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం యువతలో స్ఫూర్తి నింపుతోంది. వికసిత్ భారత్‌లో మహిళల పాత్ర కీలకం. మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నాం. రాజకీయాల్లోకి వచ్చే మహిళల సంఖ్య పెరుగుతోంది. వ్యవసాయం నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు, స్వయం ఉపాధి నుంచి రక్షణ రంగం వరకు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. లింగ సమానత్వం ఆధారంగా నిర్మితమయ్యే సమ్మిళిత గణతంత్రానికి భారత్ ఒక ఉదాహరణ. ఇటీవల బిర్సా ముండా 150వ జయంతిని ఘనంగా జరుపుకొన్నాం. పేద ప్రజలకు 4 కోట్లకు పైగా పక్కా ఇళ్లు నిర్మించాం. ఏజెన్సీ ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలల సంఖ్య పెరిగింది. బడుగు, బలహీనవర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేపట్టాం. రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులే మూలస్తంభాలు. పంటలకు మద్దతుధర, విత్తనాలు, బీమా కల్పిస్తూ.. పీఎం గరీబ్ కల్యాణ్ కింద అనేక పథకాలు చేపట్టాం. రాజ్యాంగం అమలులోకి రావడంతోనే భారత్ నిజమైన ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించింది. ప్రజాస్వామ్యాన్ని ఓటర్లే పరిరక్షిస్తారని అంబేద్కర్ చెప్పారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది. మన రాజ్యాంగంలో పొందుపర్చిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటివి మన దేశానికి ప్రాణవాయువులు. దేశ యువత విదేశాల్లోనూ మంచిపేరు తెచ్చుకుంటున్నారు. మన యువత స్టార్టప్‌లు నెలకొల్పి సత్తా చాటుతున్నారు. 'వందేమాతరం' గీతం మన దేశానికి ఒక లయబద్ధమైన జాతీయ ప్రార్థన.

## తెలంగాణలో పోలీసు అధికారుల బదిలీలు .. కొత్తగూడెం డీఎస్పీగా ఆదినారాయణ

ఎల్.ఆదినారాయణను కొత్తగూడెంకు డీఎస్పీ గా బదిలీ చేశారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న అబ్దుల్ రహ్మాన్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ సీటీసీలో ఏసీపీగా పనిచేస్తున్న డీవీ. ప్రదీప్ కుమార్‌రెడ్డిని ఆదిబట్ల ఏసీపీగా బదిలీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న ఎం.ఆదిమూర్తిని మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీగా , మల్కాజిగిరిలో ఏసీపీగా పనిచేస్తున్న ఎస్.చక్రపాణిని జవహర్‌నగర్ ఏసీపీగా, నగరంలో ఎస్బీ ఏసీపీగా పనిచేస్తున్న మోహన్ కుమార్‌ను మేడిపల్లి ఏసీపీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేటలో టాస్క్‌ఫోర్స్‌లో ఏసీపీగా ఉన్న బి. రవీందర్‌ను భువనగిరి డీఎస్పీగా , యాంటి నార్కోటిక్ బ్యూరోలో డీఎస్పీగా ఉన్న సీహెచ్ శ్రీదర్‌ను మహంకాళి ఏసీపీగా, టీజీపీఏలో డీఎస్పీగా పనిచేస్తున్న సారంగాపాణిని ఎల్లెందు డీఎస్పీగా ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న ఎన్. చంద్రబానును హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## నాంపల్లి ఫర్నిచర్ మాల్ అగ్నిప్రమాదం అత్యంత విషాదకరం

కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ హరి చందనకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక నిబంధనలు, భద్రతా ప్రమాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు తేలిందని, సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ ఘటనలో మృతి చెందిన వారి వివరాలు:

బీ.బీ. అమ్మ
భర్త: లేట్ హుస్సేన్ ఖాన్
వయస్సు: 60 సంవత్సరాలు
నివాసం: కర్ణాటక
(వాచ్‌మన్ సమీర్ తల్లి)

అఖిల్
తండ్రి: యాదయ్య
వయస్సు: 7 సంవత్సరాలు
నివాసం: నాంపల్లి

ప్రణీత్
తండ్రి: యాదయ్య
వయస్సు: 11 సంవత్సరాలు
నివాసం: నాంపల్లి

మొహమ్మద్ ఇంతియాజ్
తండ్రి: మొహమ్మద్ యూసుఫ్
వయస్సు: 31 సంవత్సరాలు
నివాసం: నాంపల్లి

సయ్యద్ హబీబ్
తండ్రి: ముజీబుద్దీన్
వయస్సు: 30 సంవత్సరాలు
వృత్తి: ఆటో డ్రైవర్
నివాసం: శాస్త్రిపురం, రాజేంద్రనగర్

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి, ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన నియంత్రణ చర్యలు అమలు చేస్తామని తెలిపారు.

## ఏపీ నుంచి నలుగురికి, తెలంగాణ నుంచి ఏడుగురికి పద్మ అవార్డులు

ఏపీ నుంచి పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన వారు

1. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ కళారంగం ఆంధ్రప్రదేశ్
2. గరిమెల్ల బాలకృష్ణ ప్రసాద్(మరణానంతరం) కళారంగం ఆంధ్రప్రదేశ్
3. మాగంటి మురళీ మోహన్ కళారంగం ఆంధ్రప్రదేశ్
4. వెంపటి కుటుంబ శాస్త్రి సాహిత్యం & విద్య ఆంధ్రప్రదేశ్

తెలంగాణ నుంచి పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన వారు

1. గడ్డమానుగు చంద్రమౌళి శాస్త్ర & సాంకేతికం తెలంగాణ
2. దీపికా రెడ్డి కళారంగం తెలంగాణ
3. గుడూరు వెంకట్రావు వైద్యం తెలంగాణ
4. కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్ శాస్త్ర & సాంకేతికం తెలంగాణ
5. కుమారస్వామి తంగరాజ్ శాస్త్ర & సాంకేతికం తెలంగాణ
6. విజయ్ ఆనంద్ రెడ్డి వైద్యం తెలంగాణ
7. మామిడి రామారెడ్డి (మరణానంతరం) పశుపోషణ తెలంగాణ

## ఈ పురస్కారాలు రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి



చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 131 మందికి పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సముచిత స్థానం దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... సైన్స్, వైద్యం, కళలు, పశు సంవర్ధక వంటి భిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చంద్రమౌళి గడ్డమానుగు, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్, కుమారస్వామి తంగరాజ్‌లకు; వైద్య రంగంలో డాక్టర్ గూడూరు వెంకట్ రావు, డాక్టర్ పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డిలకు, కళల విభాగంలో కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మశ్రీలు దక్కాయని గుర్తుచేశారు. పశుసంవర్ధక రంగంలో విశేష సేవలు అందించిన మామిడి రామారెడ్డికి మరణానంతరం ఈ పురస్కారం ప్రకటించడం ఆయన నిస్వార్థ సేవకు దక్కిన నిజమైన గౌరవమని అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో నిశ్శబ్దంగా సమాజం కోసం పనిచేసే వారిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పురస్కారాలు కేవలం వ్యక్తులకు దక్కిన గౌరవంగానే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆకాంక్షించారు. తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతిభావంతులు తమ తమ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పురస్కార గ్రహీతలందరికీ, వారి కుటుంబ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఒక్కో జీవితం ఎంతో అమూల్యమైనది. కానీ రెండక్షరాల బైకులు కొన్నిసార్లు మూన్నాళ్ల ముచ్చటగా మారి ఒక జీవితాన్నే కాదుఁచుట్టూ ఉన్న అనేక జీవితాలను కూడా చిదిమేస్తున్నాయి.

అతి వేగం, నిర్లక్ష్యం, ఆతృత నలుగురిలో మనల్ని దూరం చేస్తున్నాయి. ఒక్క ప్రమాదం చాలు పంచప్రాణాల్ని గాలిలో కలిపేయడానికి.

ఆరో ప్రాణంగా చూసుకునే తల్లిదండ్రులు తమ బిడ్డ కోసం జీవితాంతం కన్నీళ్లతో ఎదురుచూస్తారు. ఏడడుగులు నడిచిన జీవిత భాగస్వామి అనూహ్యంగా ఒంటరితనాన్ని భరించాల్సి వస్తుంది. పిల్లలు, కుటుంబ సభ్యులు అష్టకష్టాల్లో, అంతులేని దుఃఖంలోకి నెట్టబడతారు.

ఇవి అన్నీ ఒక క్షణం నిర్లక్ష్యంతో ఒక తప్పుడు నిర్ణయంతో జరుగుతున్న నిజాలు.



గట్టు. ప్రదీప్ కుమార్ గౌడ్
మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆదిలాబాద్

అందుకే నవ యువతా కొంచెం ఆలోచించండి. మీ జీవితం మీ ఒక్కరిదే కాదు మీ కుటుంబం ఆశలు, కలల సమాహారం.

జీవితాలను పదిలపరుచుకోవాలంటే బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించండి, వేగాన్ని నియంత్రించండి, ట్రాఫిక్ నియమాలు పాటించండి.

## మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్

ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం.. ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు.ఁరాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## కవిత స్థాయి మించి మాట్లాడితే సహించబోము

**- హెచ్చరించిన టీపీసీసీ నాయకుడు డాక్టర్ సగరపు ప్రసాద్**

**హైదరాబాద్, వెలుతురు జనవరి 25 :**



తాడు బొంగరం లేని కవిత టీపీసీసీ అధ్యక్షుడిపై మాట్లాడే మాటలు కవిత స్థాయికి తగవని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను టీపీసీసీ నాయకుడు డాక్టర్ సగరపు ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ కవిత గమ్యం లేని ప్రయాణం చేస్తూ, తాడు బొంగరం లేని కవిత టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను తన పార్టీలో చేరితే పదవి ఇస్తానని మాట్లాడం ఆమె స్థాయికి తగ్గ మాటలు కావని అన్నారు. గతంలో కవిత కాంగ్రెస్ చేరాలని కాంగ్రెస్ ముందు ప్రతిపాదనపై వివరించారు. కవితకు తెలంగాణలో స్థానం ఉండదని, కవితను తెలంగాణ సమాజం నమ్మదని అన్నారు. తన స్థాయి మించి మాటలు మాటలు మాట్లాడితే సహించం అన్నారు. మరో పది ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కానీ, కవితకు కానీ తెలంగాణలో స్థానం ఉండదని అన్నారు.

# వికసించిన తెలుగు పద్మాలు!







**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను (2026) ప్రకటించింది. వీరిలో ఇద్దరు తెలుగు వారు ఉండడం విశేషం.

హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ కుమార స్వామి తంగరాజ్, తెలంగాణకు చెందిన రామ్ రెడ్డి మామిడి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కుమార స్వామి తంగరాజ్ సీసీఎంబీ శాస్త్రవేత్త కాగా, రామ్ రెడ్డి పశుసంవర్ధక పాడి పరిశ్రమలో గణనీయమైన కృషి చేశారు.

### పాడి పరిశ్రమలో పరిమళించిన ప్రతిభ

పశుసంవర్ధక, పాడి పరిశ్రమ రంగ అభివృద్ధికి... ప్రత్యేకించి సహకార సంఘాల నేతృత్వంలో గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడంలో మార్గదర్శక కృషికి గుర్తింపుగా తెలంగాణకు చెందిన మామిడి రామ్ రెడ్డికి 2026 సంవత్సరానికి పద్మశ్రీ పురస్కారం లభించింది.

రైతు కేంద్రిత అభివృద్ధికి పాటుపడే మామిడి రామ్ రెడ్డి... పశు సంవర్ధకం, పాడి పరిశ్రమలో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామీణ వర్గాలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించారు. ఆయన దార్శనికత, నాయకత్వం ద్వారా సమష్టి వృద్ధి, న్యాయమైన మార్కెట్ అవకాశాలు, రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంలో సహకార సంస్థలు ప్రభావవంతమైన వేదికలుగా మారాయి.

సహ వికాస స్థాపకులుగా ఆయన సంస్థాగత పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణపై ప్రధానంగా దృష్టి సారిస్తూ పాల దిగుబడిని మెరుగుపరిచే స్థిరమైన సహకార సంస్థలను స్థాపించి, వాటిని పెంపొందించారు. ఆయన ప్రయత్నాలు ఉత్పత్తికి మించి విస్తరించాయి. సామర్థ్యాలను పెంపొందించడానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిచ్చారు. రైతులకు పశువుల నిర్వహణ, పాడి కార్యకలాపాలు, ఆర్థిక నిర్వహణలోనూ శిక్షణనిచ్చి, దీర్ఘకాలిక స్వావలంబనకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చేందుకు రామ్ రెడ్డి ఎంతగానో కృషి చేశారు.

ముఖ్యంగా మామిడి రామ్ రెడ్డి మహిళల నేతృత్వంలోని సహకార సంస్థలను నిరంతరం ప్రోత్సహించారు. నిర్ణయం తీసుకోవడంలో, ఆర్థిక కార్యకలాపాల్లో మహిళలు ఎక్కువగా పాల్గొనడాన్ని ప్రోత్సహించారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు ఆదాయ అవకాశాలను పెంచడంలో, సహకార విధానంలో వారి పాత్రను బలోపేతం చేయడంలో ఎంతగానో సహాయపడ్డాయి.

దార్శనిక నాయకుడిగా పేరున్న మామిడి రామ్ రెడ్డి కృషి తెలంగాణ అంతటా గ్రామీణ జీవనోపాధిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. పశుసంవర్ధక, పాడి పరిశ్రమల్లో సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర వృద్ధికి జీవితాంతం కృషి చేసిన ఆయన నిబద్ధతకు పద్మశ్రీ పురస్కారం మంచి గుర్తింపుగా నిలుస్తుంది.

### జన్యశాస్త్రంలో ఎనలేని కృషి

మానవ జన్యుశాస్త్రం, జనగణన జన్యుశాస్త్రం (పాపులేషన్ జెనోమిక్స్) రంగాల్లో చేసిన అసాధారణ కృషికి గాను తెలంగాణకు చెందిన ప్రముఖ జన్యుశాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్‌కు పద్మశ్రీ పురస్కారం లభించింది. భారతదేశ జన్యు చరిత్రపై అవగాహన, ప్రజారోగ్యంపై దాని కీలక ప్రభావాలను పూర్తిగా మార్చేసిన మూడు దశాబ్దాల అద్భుతమైన పరిశోధనలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుంది.

భారతీయ జనాభా విషయంలో జన్యు నిర్మాణంపై చేసిన అగ్రగామి అధ్యయనాలకు గాను డాక్టర్ తంగరాజ్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. భారతీయులందరిలో లోతైన ఉమ్మడి పూర్వీకత ఉందని ఆయన చేసిన కీలక పరిశోధనలు నిరూపించాయి. ఆఫ్రికా నుంచి భారత ఉపఖండానికి ఆది మానవుల వలసలపై బలమైన జన్యు ఆధారాలను ఇవి అందించాయి. ఈ ఫలితాలు మానవ పరిణామం, జనాభా వైవిధ్యంపై జరుగుతున్న అంతర్జాతీయ అధ్యయనాలలో భారత్‌ను ఒక ప్రధాన కేంద్రంగా నిలబెట్టాయి. మానవ మూలాలను గుర్తించడమే కాకుండా వ్యాధుల బారిన పడే అవకాశంపై జనగణన జన్యుశాస్త్రం ఏ విధంగా ప్రభావం చూపుతుందన్న విషయాన్ని అర్థం చేసుకోవడంలో డాక్టర్ తంగరాజ్ కృషి ఎంతగానో తోడ్పడింది. విభిన్న వర్గాల్లోని జన్యు వైవిధ్యాలను ఆరోగ్య ఫలితాలతో అనుసంధానించడం ద్వారా ఆయన పరిశోధన భారత్‌లో ప్రిసిషన్ మెడిసిన్, నివారణ ఆరోగ్య సంరక్షణ వ్యూహాలకు శాస్త్రీయ పునాది వేసింది.

అనేక జాతీయ జీనోమ్ కార్యక్రమాలలో కీలక భాగస్వామిగా ఉన్న డాక్టర్ తంగరాజ్.. దేశ జన్యు పరిశోధన వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. జీనోమ్ మ్యాపింగ్ కార్యక్రమాలు, అరుదైన వ్యాధులకు సంబంధించిన మిషన్లలో ఆయన నాయకత్వం.. సంక్లిష్టమైన జన్యుపరమైన సమాచారాన్ని ప్రజారోగ్య ప్రణాళిక, విధాన రూపకల్పనకు ఉపయోగపడేలా మార్చడంలో సహాయపడింది.

పరిశోధన ద్వారా దేశ నిర్మాణానికి, అత్యున్నత శాస్త్రీయ ప్రమాణాలకు డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ అందించిన నిరంతర నిబద్ధతను ఈ పద్మశ్రీ అవార్డు గుర్తిస్తుంది. మానవ మూలాల జ్ఞానాన్ని నేటి ఆరోగ్య సంరక్షణ సవాళ్లతో అనుసంధానించే 'జన్యుశాస్త్ర ఆధారిత ప్రజారోగ్య వ్యవస్థ' దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణానికి ఆయన సహకారం నిరంతరం మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అభినందనలు

- **పద్మశ్రీలు వారి సేవలకు దక్కిన నిజమైన గౌరవం**
- **విభిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ గుర్తింపు**
- **భవిష్యత్ తరాలకు ప్రేరణగా పద్మశ్రీలు**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
2026 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడుగురు ప్రముఖులు పద్మశ్రీ అవార్డులకు ఎంపిక కావడం పట్ల బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య హర్షం వ్యక్తం చేశారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 131 మంది ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి ఏడుగురు పద్మశ్రీ అవార్డులు పొందడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభకు జాతీయ గుర్తింపు సైన్స్, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి రంగాల్లో అసాధారణ ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అత్యంత అభినందనీయమని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో విశిష్ట పరిశోధనలు చేసిన గడ్డమానుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్ మరియు కుమారస్వామి తంగరాజ్, ప్రముఖ సర్జన్ గూడూరు వెంకట్ రావు, ప్రముఖ క్యాన్సర్ నిపుణులు పాలకొండ విజయ్ ఆనంద్ రెడ్డి (వైద్య విభాగం), దీపికా రెడ్డి (కళా రంగం), రామారెడ్డి మామిడి (పశుసంవర్ధక విభాగం) గార్లకు పద్మశ్రీ పురస్కారాలు లభించడం వారి మేధస్సుకు దక్కిన గౌరవమని తెలిపారు. వారికి లభించిన ఈ పద్మశ్రీ పురస్కారాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తిగా నిలవడమే కాకుండా, మరింతమంది వివిధ రంగాల్లో సేవలందిస్తూ తెలంగాణ ఖ్యాతిని, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేసేలా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

## హిమాయత్ నగర్ డివిజన్లో 200 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ...

**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
జె కె బి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల నిర్వహించిన కంటి పరీక్షలకు సంబంధించి అవసరమైన వారికి దాదాపు 200 మందికి ఉచిత కండ్లజోళ్లను జి కే బి , యశోద నారాయణదాస్ దేవి చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్లోని మేలుకోటి పార్క్ వద్ద పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అద్దాలను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ , యశోద నారాయణదాసు దేవి చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ లక్ష్మీనివాస్ చేతులమీదుగా అందించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, రమేష్, పూర్ణచందర్, మహేష్, జైస్వాల్,సాయి, జగదీష్, శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సేవకు గుర్తింపు బూసా ఫిలిం అవార్డు

**- బచ్చు రాముకు బూసా ఫిలిం అవార్డు అందజేసిన బాబు మోహన్**

వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 25:
హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎల్ ప్రసాద్ స్టూడియోలో బూసా విజేత అవార్డ్స్ ఫంక్షన్ కు సినీ నటుడు బాబు మోహన్ పాల్గొని అవార్డులు అందజేశారు. వనపర్తి పట్టణానికి బచ్చు రాము చేసిన సేవలను గుర్తించి బూసా ఫిలిం అవార్డుకు ఎంపికైన ఈ అవార్డును నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సినీ నటుడు బాబు మోహన్ బచ్చు రామును మీరు చేసిన సేవల గురించి రెండు మాటలు మాట్లాడాలని కోరగా బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలోని కార్మికులు పట్టణాన్ని ఉదయం ఐదు గంటల నుంచి అందంగా రోడ్లు శుభ్రం చేయడం,మోరీలు క్లీన్ చేయడం చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేసిన కార్మికులకు నేను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేతుల మీద వారికి లక్ష రూపాయలతో చీరలు మరియు పురుషులకు ప్యాంటు షర్టు కార్మికులకు అందరికీ బట్టలు ఇప్పించాను. రాత్రి ఒంటిగంటకు సిలిండర్ పేలినప్పుడు తన ప్రాణాలను లెక్క చేయకుండా వారి కుటుంబాన్ని కాపాడం జరిగిందన్నారు.




## మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్

ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరాన్ని 'కుటుంబ సంవత్సరం' (ఇయర్ ఆఫ్ ది ఫ్యామిలీ)గా పాటిస్తున్నట్లు యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయద్ అల్ నహ్యాన్ ప్రకటించారు. అబుదాబిలో జరిగిన 2025 వార్షిక ప్రభుత్వ సమావేశాల సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. దేశ భవిష్యత్తు, సుస్థిరతకు కుటుంబ వ్యవస్థే పునాది అని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ఈ ప్రకటన స్పష్టం చేస్తోంది. ఎమిరేటీ కుటుంబాల శ్రేయస్సు, స్థిరత్వం, బలోపేతమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధ్యక్షుడు స్పష్టం చేశారు. బలమైన, సుస్థిరమైన కుటుంబాలే దేశ దీర్ఘకాలిక ప్రగతికి ఆధారం అని, కుటుంబ వృద్ధి జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ జాతీయ గుర్తింపు, భద్రత, సమృద్ధిలో కుటుంబ శ్రేయస్సు అంతర్భాగమని నొక్కిచెప్పారు. ఐక్యత, సహకారం, సానుభూతి వంటి విలువలను ప్రోత్సహించి, వాటిని భవిష్యత్ తరాలకు అందించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యాల్లో ఒకటి.

## మల్టీ జోన్ 2 పరిధిలోని సబ్ ఇన్ స్పెక్టర్ లకు ఇన్ స్పెక్టర్ లుగా ప్రమోషన్లు ఇవ్వాలి

***14 సంవత్సరాలుగా ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీరికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర లింగంగౌడ్***



**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
పోలీస్ మాన్యువల్ ప్రకారం ఎస్సైగా ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఆరు సంవత్సరాల తర్వాత ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి లభించాల్సి ఉన్న మల్టీజోన్ 2 పరిధిలోని 2012 బ్యాచ్ కు సంబంధించిన సబ్ ఇన్ స్పెక్టర్ లకు 14 సంవత్సరాలు దగ్గర పడుతున్న ఇంకా ఇన్ స్పెక్టర్ లుగా ప్రమోషన్ లేకుండానే ఉన్నారని ఇదే బ్యాచ్ వారికి కొంతమంది పదోన్నతి పొంది మిగతావారు పదోన్నతి పొందకపోవడంతో మానసికంగా ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ విషయంపై దృష్టి పెట్టి 2012 బ్యాచ్కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ లకు న్యాయం చేయాలని లింగమ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కాంపాటి వెంకట్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ ఉన్నారు.

# ప్రజలే కేంద్రంగా గణతంత్రం - ప్రజా సేవే పరమావధిగా పాలన



**శ్రీ రాజ్‌నాథ్ సింగ్**

**(రచయిత కేంద్ర రక్షణ శాఖ మంత్రి)**

*"భారత్ ప్రస్థానంలో తొలి దశ మాత్రమే పూర్తయింది. ఇక ఈ రెండో దశలో ప్రగతి పథంలో పురోగమిస్తున్న దేశానికీ, ప్రజలకూ విశ్రాంతికి తావు లేదు"... 1952 మే 16న దేశ ప్రజలు ఎన్నుకున్న తొలి పార్లమెంటునుద్దేశించి ప్రసంగిస్తూ, ఆ మహత్తర ఘట్టం చారిత్రక ప్రాధాన్యాన్ని చాటేలా భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పిన మాటలివి. మరో దశకు ఇది ఆరంభం మాత్రమేనని సభ్యులకు గుర్తుచేశారాయన.*

*రాజకీయ స్వాతంత్ర్యాన్నీ, రాజ్యాంగపరమైన సార్వభౌమత్వాన్నీ సాధించినప్పటికీ.. గణతంత్ర లక్ష్యాలను ఇంకా చేరుకోలేదన్న సూక్ష్మాన్ని బలంగా చెప్పారాయన. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాటల్లో చెప్పాలంటే.. "మన ప్రజల జీవితాల్లో కొంత మేరకైనా సంతోషాన్ని నింపడం, వారి బాధల భారాన్ని తగ్గించడమే" దేశం ముందున్న అసలైన కర్తవ్యం. ఈ బాధ్యతే కొత్తగా ఆవిర్భవించిన మన గణతంత్రానికి ఓ నైతిక ప్రయోజనాన్ని నిర్దేశించింది.*

ఈ నైతిక బాధ్యతను ప్రజాస్వామ్య పాలనకు మూలస్తంభంగా నిలపడం ద్వారా.. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య సరికొత్త బంధాన్ని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. దాంతో కేవలం 'పాలితులు ఉండే దేశం'గానే కాకుండా, ప్రజా గణతంత్రంగా భారత్ ఆవిర్భవించింది. ఇక్కడ అందరూ సమానంగా తమ గళాన్ని వినిపించొచ్చు. రాజ్యాంగ బద్ధులై దేశాభివృద్ధి ప్రస్థానంలో సహచర ప్రయాణికులుగా భారతీయులంతా కలిసి సాగుతారు.

కాబట్టి భారత గణతంత్రం కేవలం స్వాతంత్ర్యం నుంచి పుట్టినది మాత్రమే కాదు.. అది అత్యంత వాస్తవిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పిన చేతనతో కూడిన రాజ్యాంగబద్ధమైన సంకల్ప ఫలితం.

సాధారణంగా ప్రజాస్వామ్యాన్ని "ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నికైన ప్రజా ప్రభుత్వం"గా అభివర్ణిస్తారు. ఆ వ్యవస్థ మూల తత్త్వాన్ని అత్యంత కచ్చితంగా ఆవిష్కరించే మాట ఇది. రాజ్యాంగాన్ని ఆమోదించుకోవడంతో 'ప్రజా ప్రభుత్వం' సూత్రం కార్యరూపం దాల్చింది. ఇది సార్వభౌమాధికారాన్ని ప్రజలకు కట్టబెట్టడమే కాకుండా, ప్రభుత్వ అధికారాలకు రాజ్యాంగబద్ధమైన పరిమితులను కూడా విధించింది. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో 'ప్రజల చేత' అన్న సూత్రం ఆచరణలోకి వచ్చింది. నేపథ్యాలతో నిమిత్తం లేకుండా, వయోజనులైన భారతీయులందరికీ సార్వత్రిక ఓటు హక్కు ద్వారా రాజకీయాభిప్రాయాన్ని వెల్లడించే స్వేచ్ఛ లభించింది.

ఇక ప్రజా సేవ, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ.. 'ప్రజల కోసం' అన్న మూడో సూత్రాన్ని సాకారం చేయడం ప్రభుత్వ బాధ్యతే. ప్రభుత్వ ప్రతి చర్యకూ సామాజిక – ఆర్థిక న్యాయం, అణగారిన – వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఉండాలి. ప్రజా సంక్షేమాన్ని పెంపొందించేలా, ఓ సామాజిక క్రమాన్ని నిర్వహించాలని కూడా రాజ్యాంగం ప్రభుత్వాన్ని నిర్దేశిస్తోంది.

పాలన ద్వారా ప్రజలకు ఏ మేరకు సేవలందుతున్నాయన్నదే ప్రజాస్వామ్య గణతంత్ర విజయానికి గీటురాయి. ప్రజాస్వామ్య ఔన్నత్యం అవిచ్ఛిన్నంగా కొనసాగాలంటే కేవలం విధివిధానాలు మాత్రమే సరిపోవు. ప్రభుత్వ పనితీరే దానికి ప్రాతిపదిక. సామాజిక అవసరాలకు అనుగుణంగా స్పందించడం, అసమానతలను తగ్గించడం, మానవ గౌరవాన్ని కాపాడడంలో ప్రభుత్వ సమర్థతే దీనికి ఆయువుపట్టు. అత్యంత బలహీన వర్గాల ప్రజలతో వ్యవహరించే తీరే ఓ గణతంత్ర రాజ్యపు శక్తికి కొలమానం.

భారతీయ రాజకీయ చింతన ఎల్లప్పుడూ మానవ కేంద్రిత కోణంలోనే ప్రజాస్వామ్యాన్ని ఆవిష్కరించింది. ప్రాచీన భారతదేశంలో 'యోగక్షేమం' అనే భావన ప్రతి వ్యక్తి సంక్షేమాన్నీ, రక్షణనూ కాంక్షించింది. మహాత్మాగాంధీ 'సర్వోదయ' సిద్ధాంతం ప్రజలందరి అభ్యున్నతినీ.. ముఖ్యంగా సమాజంలో అట్టడుగున్న వ్యక్తి ఉన్నతినీ స్వప్నించింది. దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన 'ఏకాత్మ మానవవాదం'.. అభివృద్ధికి సంబంధించి ఒక సంపూర్ణమైన, మానవుడే కేంద్రంగా ఉన్న విధానాన్ని ఆవిష్కరించింది.

ప్రస్తుత ప్రభుత్వ పాలనకు దార్శనిక సూత్రం 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్'. ప్రజలే కేంద్రంగా సాగే, సమ్మిళిత పరిపాలన పట్ల అచంచలమైన సైద్ధాంతిక నిబద్ధత ఇందులో ప్రతిధ్వనిస్తోంది. అత్యంత బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ క్రియాశీలకంగా పనిచేస్తున్న అంకిత భావం వల్లే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని గత 12 ఏళ్ల పాలన అద్భుతమైన ఫలితాలను అందించింది. సైద్ధాంతిక దృక్పథాన్ని ప్రత్యక్ష కార్యాచరణగా మార్చడం ద్వారా.. సమాజంలోని ప్రతి మూలనూ, ప్రతి వర్గాన్నీ చేరే సమ్మిళిత వృద్ధిని ప్రభుత్వం అందించింది.

రాజ్యాంగంలోని నాలుగో భాగం ప్రకారం.. సముచితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ రాజ్యాంగ నిర్దేశానికి అనుగుణంగా, 29 కార్మిక చట్టాలను నాలుగు సమగ్ర కార్మిక నియమావళులుగా క్రమబద్ధీకరించడం ద్వారా.. కార్మికుల హక్కులను, వారి సంక్షేమాన్ని పెంపొందించేందుకు ఓ సమర్థమైన వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది.

'ప్రజల కోసం' సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించేలా.. గత దశాబ్ద కాలంగా సామాజిక – ఆర్థిక న్యాయానికి ప్రభుత్వం అధికంగా ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ బ్యాంకు 'స్ప్రింగ్ 2025 పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్' ప్రకారం.. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 17.1 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన పేదరికం నుంచి బయటపడ్డారు. నిశ్చయాత్మక కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పించింది.

చారిత్రకంగా వివక్షకు గురైన వర్గాలకు ఆత్మగౌరవాన్నీ, సమానత్వాన్నీ, నిజమైన న్యాయాన్నీ అందించడం లక్ష్యంగా.. దివ్యాంగుల హక్కుల చట్టం–2016, ముస్లిం మహిళల (వివాహ హక్కుల రక్షణ) చట్టం– 2019 వంటి ప్రగతిశీల చట్టాలను ప్రభుత్వం రూపొందించింది.

ప్రజలే కేంద్రంగా సాగుతున్న పాలనకు అత్యంత శక్తిమంతమైన ఉదాహరణల్లో 'స్వచ్ఛ భారత్ మిషన్' ఒకటి. 'ప్రజల కోసం' అనే ప్రజాస్వామ్య సూత్రాన్ని క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం ఆచరణలోకి తెచ్చింది. ఇది కేవలం పారిశుద్ధ్య కార్యక్రమం మాత్రమే కాదు.. మానవ గౌరవం, ప్రజారోగ్యం, మహిళా భద్రత, సామాజిక సమ్మిళితత్వం కేంద్రంగా సాగిన దేశవ్యాప్త ప్రజా ఉద్యమం. రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ, ప్రభుత్వాలు దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేసిన సమస్యను 'స్వచ్ఛ భారత్' పరిష్కరించింది. ప్రజలే సారథులుగా ఉన్న ఈ కార్యక్రమం.. ఈ శతాబ్దపు అతిపెద్ద విజయవంతమైన ప్రజా ఉద్యమంగా నిలిచింది.

అవకాశాల్లోనూ, హోదాలోనూ సమానత్వాన్ని ప్రజలందరికీ అందించాలంటే.. నిరుపేదలు, దివ్యాంగులు, వృద్ధులు, వ్యక్తిగత విషాదాన్నీ/ దుర్భాగ్యాన్నీ ఎదుర్కొంటున్న వారి సంక్షేమంపై శ్రద్ధ వహించడం అత్యావశ్యకం. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత ఆహారాన్ని అందించడం ఇందుకు ఉదాహరణ.

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన.. కేవలం ఒక పాలసీ మాత్రమే కాదు, అత్యంత కష్టకాలంలో లక్షలాది భారతీయ కుటుంబాలకు లభించిన ఆత్మగౌరవం, ఆశ. ఈ పథకం లబ్ధిదారుల్లో 53 శాతం మంది మహిళలు, 72 శాతానికి పైగా గ్రామీణ భారతీయులు ఉన్నారు. దేశవ్యాప్తంగా జీవిత బీమా సౌకర్యాన్ని ఇది సామాన్యులకు మరింత చేరువ చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'ఆత్మనిర్భర భారత్'.. ఒక ఆర్థిక నినాదంగా మాత్రమే కాదు.. స్వావలంబనను వ్యక్తి స్థాయికి విస్తరించే లక్ష్యం. ముద్ర యోజన, స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా.. ప్రజలు స్వశక్తిపై నమ్మకంతో, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి, స్వయంసమృద్ధి సాధించేలా సాధికారత నడిపించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. స్వావలంబనే వ్యక్తిగత స్వయం ప్రతిపత్తికి మూలాధారం. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలు ఆ దిశగా నిశ్చయాత్మకమైన ఉత్తేజాన్నిచ్చాయి. అలాగే గౌరవప్రదమైన, అందుబాటు ధరల్లో వైద్య సదుపాయాలను అందించడం ద్వారా.. ఆయుష్మాన్ భారత్ ప్రజల స్వేచ్ఛా పరిధిని విస్తరించింది. మరోవైపు జన్‌ధన్ యోజన కోట్లాది మంది పేదలను వ్యవస్థీకృత బ్యాంకింగ్ రంగంలోకి తీసుకొచ్చింది. నిర్దయులైన వడ్డీ వ్యాపారులపై ఆధారపడే దుస్థితి నుంచి వారిని విముక్తం చేసింది. దశాబ్దాలుగా సంస్థాగత మద్దతుకు దూరంగా ఉన్న వారి ఆర్థిక భద్రతనూ, వ్యక్తిగత గౌరవాన్నీ పునరుద్ధరించింది.

'ప్రజల కోసం' సాగుతున్న పరిపాలనలో.. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం'లో కూడా ఈ ప్రజాస్వామిక ఆవశ్యకత శక్తిమంతంగా వ్యక్తమవుతోంది.

సార్వభౌమాధికారానికి మూలమైన సామాజిక ప్రాతిపదికను మరింత విస్తృతపరచడం ద్వారా.. 'ప్రజా ప్రభుత్వం' అన్న సూత్రాన్ని ఈ సంస్కరణ మరింత బలోపేతం చేసింది. ప్రాతినిధ్య సంస్థలను సామాజిక వైవిధ్యానికి ప్రతిబింబాలుగా మార్చడం ద్వారా.. 'ప్రజల చేత' అనే సూత్రాన్ని మరింత సుసంపన్నం చేసింది. మరీ ముఖ్యంగా జీవితానుభవాలే ప్రాతిపదికగా రూపొందిన దృక్పథమిది. పాలన పరంగా సత్ఫలితాలనిస్తూ.. 'ప్రజల కోసం' అనే సూత్రాన్ని ఈ నిర్ణయం మరింత ముందుకు తీసుకెళ్తోంది.

కాబట్టి భారత ప్రజాస్వామ్య ప్రస్థానమన్నది ఒక స్థిరమైన రాజ్యాంగ విజయం మాత్రమే కాదు.. అది నిరంతర జాతీయ కృషి. రాజ్యాంగమూ, ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఒక ఛత్రాన్ని నిర్మిస్తాయి. అయితే బాధ్యతాయుత పరిపాలన, నైతికతతో కూడిన నాయకత్వం, ప్రజల ఆకాంక్షలతో నిరంతర అనుసంధానం ఉంటేనే గణతంత్రం వర్ధిల్లుతుంది. 'ప్రజల కోసం' పాలనకు ప్రభుత్వం స్పష్టంగా కట్టుబడి ఉంటేనే ప్రజాస్వామ్యం నిజంగా పురోగమిస్తుంది. కేవలం వ్యవస్థల మనుగడే కాదు.. ప్రజల వాస్తవ జీవిత పరిస్థితులకు అనుగుణంగా పరిపాలనను నిరంతరం మలచుకోవడమే గణతంత్రానికి బలం. మన స్వాతంత్ర్యాన్ని.. అందరికీ గౌరవంగా, అవకాశంగా, సామాజిక న్యాయంగా రూపుదిద్దాలన్న రాజ్యాంగ హామీని పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రతి తరం పైనా ఉంది. భారత గణతంత్రమన్నది పూర్తయిన ప్రాజెక్టు కాదు.. అది మనందరి ఉమ్మడి బాధ్యత. ప్రజల భాగస్వామ్యంతోనే అది నిలబడుతుంది. ప్రభుత్వం తన పౌరులకు ఎంత నమ్మకంగా సేవలందిస్తోందన్నదే దానికి ప్రామాణికం.

నేడు పాలనకు ప్రజలే కేంద్రంగా ఉన్నారు. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేస్తూ, ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందిస్తూ, 'సంక్షేమం ప్రాతిపదికగా ప్రజాస్వామ్య గణతంత్రం' అన్న రాజ్యాంగ లక్ష్యాన్ని సాకారం చేస్తూ... నేడు భారత గణతంత్రం ముందుకు సాగుతోందని ఈ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిశ్చయంగా చెప్పొచ్చు.

## రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- దేవరకద్ర ఎమ్మెల్యేకు మహేందర్ నాయుడు విజ్ఞప్తి**



**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 25:** గత 35 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసి అనారోగ్యంతో శనివారం మరణించిన అజ్జకొల్లు గ్రామానికి చెందిన కావాలి రాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి బీసీ పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా డబ్బులు లేక చికిత్స చేయించుకోలేక చనిపోవడం జరిగిందని,ఆయన భార్య వికలాంగురాలని, వీరికి కుమారుడు, కూతురు ఉన్నారని, వీరికి ఉండటానికి ఇల్లు కూడా లేదన్నారు. వీరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలతో పాటు అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేని కోరారు.అవసరాల కోసం పార్టీలు మారుతున్న కాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళు ్లగా సేవలు అందించిన వ్యక్తి అని,పార్టీలు మారకుండా నిక్కచ్చిగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి అన్నారు.ఎమ్మెల్యే స్పందించి కావాలి రాజు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## ఫతేనగర్‌లో అంగరంగ వైభవంగా కంచి మహేందర్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి జనవరి 25 వెలుతురు:** బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఫతేనగర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కంచి మహేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి మూడున్నర కేజీల వెండి ఆభరణాలు, తులం బంగారు బొట్టును భక్తి శ్రద్ధలతో కానుకగా సమర్పించారు. ఈ కార్యక్రమం భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులతో పాటు ఫతేనగర్‌కు చెందిన ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంచి మహేందర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## లెక్చరర్స్ కాలనీ డివిజన్ బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పారంద మహేష్



**హయత్ నగర్ వెలుతురు జనవరి 25:** బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కి నిర్వహించిన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు పారంద మహేష్.కీ(88 ఎశీవం) ఎర్ర మహేందర్ కీ (64జశీవం) పై 24 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జరిగింది. మొత్తం ఓట్ల సంఖ్య 153,

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

**- అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు**

**- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 25:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం జర్నలిస్టుల పక్షాన ఉంటూ టియుడబ్ల్యూజె (ఐజేయూ )పోరాటం కొనసాగిస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రెండవ జిల్లా కార్యవర్గ సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు మాధవరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మధు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐజేయు పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం 252 జీవోను విడుదల చేసిందని, జర్నలిస్టులకు మేలు చేసే విధంగా అందులో పలు సవరణలు చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని వెల్లడించారు. త్వరలో సవరణ చేసిన జీవో విడుదల అవుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. ఎవరు కూడా ఎలాంటి అపోహకు గురి కావద్దని కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం కేటాయించిన 10 గుంటల స్థలంలో జర్నలిస్టు భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు




ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అదేవిధంగా ఎమ్మెల్యేను మంత్రులను కలిసి భవన నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత హెల్త్ క్యాంపులు వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని త్వరలో పెబ్బేరులో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూనియన్ కృషి చేస్తుందన్నారు. ఘణపురం మండల కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ పట్టాలి ఇంకా పంపిణీ చేయలేదని త్వరలో ఎమ్మెల్యేను కలిసి విన్నవిస్తామన్నారు. అదేవిధంగా చిన్నంబావిలో జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాలను వారికి అందే విధంగా యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి ని కలుస్తామన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నాయని మున్సిపల్ ఎన్నికల అనంతరం వనపర్తి పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని అన్నారు. యూనియన్ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ అన్నారు. జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్యాల బాలస్వామి మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా జర్నలిస్టుగా కొనసాగుతూ వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటునే యూనియన్ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులు నీతి నిజాయితీతో పని చేయాలని సూచించారు.



అనంతరం జాతీయ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన మల్యాల బాలస్వామిని, సీనియర్ జర్నలిస్టు గోపాల్ ను యూనియన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాజు, కోశాధికారి ధ్యారపోగు మన్యం, యూనియన్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## బస్తీలకు అండగా యువజన కాంగ్రెస్ ఆరోగ్య శిబిరం, అన్నదానం తో సామాజిక సేవ..



**కూకట్ పల్లి, జనవరి 25 వెలుతురు:** కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో వసుంధర ఆస్పత్రి వైద్య బృందం సహకారంతో ఆదివారం అన్నదానం, ఉచిత ఆరోగ్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆరోగ్య శిబిరంలో స్థానికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించి పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూము మనోజ్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యువజన కాంగ్రెస్ మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్, బస్తీ సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్‌పతి, వెంకటేష్, సతీష్ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ గోవిందమ్మ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ ముదిరాజ్**

**మంచాల వెలుతురు జనవరి 25:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఆవ రణలో గురుస్వామి ఎట్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ గోవిందమ్మ వీరబ్రహ్మేంద్రస్వామి క ళ్యాణ మహోత్సవంఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామవార్డు సభ్యులు గోవిందమ్మ వీరబ్రహ్మేంద్రస్వామి కి ప్రత్యేక పూ జలు చేశారు అనంతరంఅన్నదాన కార్య క్రమంనిర్వహించారుకార్య క్రమం లోవార్డ్ సభ్యులు రావుల జంగయ్య సాతిరి సత్యం పున్నంరాము మాద్గుల బాలమణి కృష్ణగౌడ్ మొర్రి పద్మ ఐల య్య మణెమ్మ దండు జైపాల్ రెడ్డి పూజారి ప్రభాకర్ కొత్తపల్లి శేఖర్ గౌడ్ సుధాకర్ భక్తులు త దితరులుపాల్గొన్నారు

## ఆరుట్ల వేణుగోపాలస్వామి జాతర సందర్బంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ కరపత్రం విడుదల చేసిన మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ మాజీ కార్యదర్శి కావలి శ్రీనివాస్ ముదిరాజ్



**మంచాల వెలుతురు జనవరి 25:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఈనెల 29 నుండి జరిగే శ్రీవేణుగోపాలస్వామి జాతర సందర్బంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుకొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సే వాదళ్ మాజీ కార్యదర్శి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు ఆదివారం రోజున ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ ప్రధాన కార్యదర్శిచీమర్ల గణేష్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ కి సంబందించిన కరపత్రాన్ని విడుదల చేశారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూగ్రా మీణ క్రీడాకారుల నైపుణ్యాలను వె లికితీస్తువారిని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం క్రీ డోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నంమార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాంకాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు మారగోని మాసయ్యగౌడ్ మాజీ సర్పంచ్ మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామశా ఖఅధ్యక్షులు నూకం బాలరాజుముదిరాజ్ ప్రధాన కార్యదర్శి చిందంశ్రీశైలం వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్లచంద్రయ్య ముదిరాజ్ మారసురేష్ అంతటిరాజుగౌడ్ వెదిరే రమణారెడ్డి రావులభాష య్యదాసరమోని రమేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవ ర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు కోరె బాబుఊదరి నర్సింహా నూకం మల్లేష్ తవిటి యాదగిరి లచ్చుగారి జంగారెడ్డి చెన మోని శంకర్ అంతటి కృష్ణ పాండాల శ్రీనివాస్ ఆమంచ జగన్ రావుల నాగరాజు భాస్కర్ రైనా దాసరమో ని అశోక్ కావలి దర్శన్ చీమర్ల న ర్సింహా ఎండి గాలేబ్ మొద్దు కిషోర్ రెడ్డి సపావట్ గణేష్ జోగు జగన్ ఎండి అశ్రఫ్ మారగోని శివ గౌరిగే కృష్ణ రావుల వంశీ దూసరి రాజు తదితరులు పాల్గొన్నారు

# శంకర్పల్లి వాసికి కేంద్ర శౌర్య పురస్కారం





**శంకర్పల్లి, జనవరి 25 వెలుతురు:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే శౌర్య పురస్కారానికి శంకర్పల్లి మున్సిపాలిటీ సింగాపూర్ వార్డుకు చెందిన మద్రి వెంకట్ రెడ్డి ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఈ పురస్కారాల జాబితాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. వచ్చే ఆగస్టులో ఢిల్లీలో జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఇచ్చే ఈ పురస్కారాల జాబితాను కేంద్రం ఇటీవల విడుదల చేసింది. ఈ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానం చేయడం, ఈ గౌరవం మద్రి వెంకట్ రెడ్డికి దక్కడం విశేషంగా కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ప్రస్తుతం మద్రి వెంకట్రెడ్డి గచ్చిబౌళిలోని కమీషనరేట్ లోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ధైర్యసాహసాలకు గాను ఈ పురస్కారానికి ఎంపిక




కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పోలీసు శాఖ అధికారుల తరుపున అభినందనలు. వెల్లువెత్తాయి. శంకర్పల్లి ప్రాంతానికి ఇది గర్వ కారణమని పలువురు పేర్కొన్నారు.

# ఓటు హక్కు అత్యంత విలువైనది

**- తహసిల్దార్ నేలపట్ల నరేష్.**



**మునుగోడు, జనవరి 25 (వెలుతురు):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని తహసిల్దార్ నేలపట్ల నరేష్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారం చేపట్టారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతతో, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు ద్వారా మాత్రమే ప్రజలు తమ అభిప్రాయాన్ని వెల్లడించగలరని,మంచి పాలనకు ఓటు హక్కే బలమైన పునాది అని ఆయన తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి తలమల్ల మల్లేశం, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామల లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవాభావం

**మునుగోడు, జనవరి 25 (వెలుతురు):**




మండల కేంద్రానికి చెందిన మిరియాల వీరేశం మృతి చెందగా, ఆయన అంత్యక్రియల నిమిత్తం తీసుకెళ్లేందుకు అవసరమైన పార్థివ దేహ వాహన ఖర్చుల కోసం సామల లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ట్రస్ట్ ఫౌండర్ సామల సుధాకర్ మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం విశేషంగా నిలిచింది.సామాజిక బాధ్యతగా సేవాభావంతో ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు. పేదలు,నిరుపేద కుటుంబాలకు కష్టకాలంలో సహాయం చేయడమే లక్ష్యంగా సామల లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలను కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ



**గుండాల, జనవరి 25 (వెలుతురు):** గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో ఇందిరా మహిళ శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల వినోద్ కుమార్, ఉప సర్పంచ్ గడ్డం సంపత్ ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి పథకం కింద చీరలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విబికె నూనముంతల పద్మతో పాటు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుండాల మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ






**గుండాల, జనవరి 25 (వెలుతురు):**
గుండాల మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దేశ భవిష్యత్తును మలిచే శక్తివంతమైన ఆయుధం ఓటేనని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకొని దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.బాధ్యతాయుత సమాజ నిర్మాణానికి ఓటు హక్కు కీలకమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ, బిఎల్ఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తరమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

**- తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి**
**- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్**





**వెలుతురు, హైదరాబాద్ జనవరి 25 :** ప్రతి ఒక్కరూ దైవచింతనను కల్గి ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతో నే మానసిక ప్రశాంతత లభిస్తుంద ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్ర చార కార్యదర్శి జె.దశరథ్ అన్నా రు. ఆలయ కమిటీ ఆహ్వానం, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదే శానుసారం నగర శివారులోని గాజుల రామరాం గ్రామంలో జరు గుతున్న చిత్తరమ్మ జాతర మ హోత్సవంలో జె.దశరథ్ అమ్మ వా రికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, చిత్తరమ్మ అమ్మవారి దేవాలయం ద గ్గర నుంచి నెత్తిపై పట్టు వస్త్రాలు పె ట్టి కార్యకర్తలు, కుటుంబ సభ్యుల తో కలిసి నడిచి, అమ్మవారి గుడి లో సమర్పించారు. మేళ తాళాలు పూర్ణకుంభంతో ఆలయ పెద్దలు స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం అమ్మ వారికి కుంకుమార్చన, అష్టోత్తర పూజాది కార్యక్రమాలు నిర్వహించి పండి తుల ఆశీర్వచనం తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సు ఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మ వారిని కోరుకున్నట్లు తెలిపారు. తె లంగాణలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పున ర్వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

**- గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యారపాండు**



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 25:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలకు కేటా యించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలువెంటనే చెల్లించాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు డిమాండ్ చేశారు శనివారం యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెనోటీ సులను డిపిఓ సురేష్ మోహన్ గారికి అందజేశారు గ్యార పాండు మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందిని కూడా 2వ పిఆర్సిపరిధిలోకి తీసుకురావాలని అన్నారు జీఓ నెం51ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని డిమాండ్ చే శారు కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలి అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ రూ5 లక్షలు ఇన్సూరెన్స్ఈ ఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమ లు చేయాలిఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదుచేయాలి వేతనాలు చెల్లించాలని తెలిపారు పంచాయతీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యనుపెంచాలి కార్మికులం దరికీఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ10,000 వేలు కాకుండారూ 20,000వేలు ఇవ్వాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు కేంద్ర బిజెపి ప్రభుత్వకార్మిక వ్యతిరేఖ విధనా లకు వ్యతిరేఖంగా జరిగే సమ్మెలో జీపి కార్మికులు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు పోచమోని కృష్ణ పి జగన్ తదితరులు పాల్గొన్నారు

# 15వ వార్డులో బీజేపీ జెండా ఎగరేస్తా

**- మాజీ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ ధీమా....**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్ పట్టణంలోని 15వ వార్డు నుంచి భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన స్థానికంగా మాట్లాడుతూ, పార్టీ తనకు అవకాశం కల్పిస్తే ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశానని నరేష్ పాటిల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, ఉద్యమాలు, ప్రజా సమస్యలపై చేపట్టిన పోరాటాల్లో ముందుండి పని చేసిన అనుభవం తనకు ఉందన్నారు. ముఖ్యంగా యువత, పేదలు, మధ్యతరగతి ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 15వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని నరేష్ పాటిల్ తెలిపారు. పార్టీ అవకాశం కల్పిస్తే గెలుపు కోసం కాకుండా, ప్రజలకు నిజమైన సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తానని చెప్పారు. ప్రజల సహకారం, ఆశీర్వాదంతో 15వ వార్డును అభివృద్ధిలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని నరేష్ పాటిల్ తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డులో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

## కామారెడ్డి లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 25** జాతీయ ఓటరు దినోత్సవం 2026 సందర్భంగా ఆదివారం నాడు నిజాం సాగర్ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ ,అనంతరం ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు.౦ఈ కార్యక్రమం లో పాల్గొన్న తహసిల్దార్ జనార్దన్ కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ =ఖ కాలేజీ, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్ , ఎన్సీసీ క్యాడెట్లు, మెప్మ పి డి, ఐకెపి మహిళలు, బీ.ఎల్.ఓ.లు, వివిధ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 25** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు8వ వార్డు , హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేశారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కి చెందిన కామారెడ్డి బిచ్కుంద బాన్సువాడ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలకు సంబంధించిన జనసైనికులు హాజరయ్యారు. 8వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి నర్సాగౌడ్ జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం . దినేష్ జీవన్ నాయక్ శ్రీకాంత్ తోకలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సా గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీలో పోటీ చేస్తుందని జనసేన కార్యకర్తలు అభిమానులు సహకారంతో పోటీ చేస్తున్న వార్డుల్లో గెలుపు దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం జాజారీ దినేష్, మల్లేశం, జీవన్ నాయక్, శ్రీకాంత్, కోలా శరత్, లింగంపేట్ మల్లికార్జున్, బిచ్కుంద పవన్ కళ్యాణ్, సుభాష్, రాజ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

**- మాజీ జడ్పీటీసీ తిర్మల్ గౌడ్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 25** ఓటు హక్కును నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ బిక్షపతి,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది, బూతు లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులుగా కడియం రమేష్



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 25:**
నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్సీ) రాష్ట్ర అధ్యక్షునిగా మిర్యాలగూడెం కి చెందిన కడియం రమేష్ నియమితులు అయ్యారుశనివారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి అత్యవసర సమావేశంలో రమేష్ ను నియమిస్తూ నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు తన నియామకానికి సహకరించినా రాష్ట్ర చైర్మన్ సీ హెచ్.వెంకటేశ్వర్లు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారి కి నార్కట్ పల్లి కి చెందిన సామాజిక కార్యకర్త లింగాల వేణుగోపాల్ మరియు లింగాల యాదయ్య మంద భరత్ లు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు

## Dr. ధైద నాగరాజు కు జన చైతన్య అవార్డు అందజేత

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 25:**
ఆనాధల ఆకలికి చిరునామా, అత్యవసర రక్తదాననికి చిరునామా, ఊరులో ఓటర్ కీ నిజాయితీ నేర్పే చిరునామగా మారిన మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా ధైద నాగరాజు కీ జనయేత్రి పౌండేషన్ వారు మిర్యాలగూడ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిధిలు మిర్యాలగూడ డి స్ పి రాజశేఖర్ రాజు, ప్రపంచ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్ కుమార్,రాష్ట్రపతి అవార్డు గ్రహిత సజీదాఖాన్, సినీ హాస్య నటుడు సుమన్ శెట్టి ఆధ్వర్యంలో జానయేత్రి వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షేరిప్ తమ సంస్థ ద్వారా డా ధైద నాగరాజు కీ శిల్డ్ తో సత్కరించారు.సభలో మునీర్ అహ్మద్ షేరిఫ్ మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల కేంద్రం లో ఎన్నో సేవ కార్యక్రమలు నిర్వహించడంతో పాటు జనాలను ధర్మం, నిజాయితీ వైపు నడుపుతూ రాష్ట్ర ప్రజలను చేతన్య పరుతుస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అని అన్నారు.మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 480రోజుల నుండి ఎందరో ఆనాధలకు బాటసారులకు ఆకలి కీ ప్రతిరూపంగా నిలుస్తున్నాడు. 2000మందికి పైగా రక్తం ఇప్పిచ్చి ప్రాణాలను కాపాడిని వ్యక్తి,ఇంతే అభివృద్ధి కొనసాగాలని అనుకుంటే ప్రతివక్కరు మనం స్వచ్ఛంద సంస్థ కీ చేయూతను ఇస్తే సరిపోతుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థ ల అధ్యక్షులు పాల్గొన్నారు.



## మిర్యాల నగేష్ కుమార్తె నీ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 25:**
నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని శబరి గార్డెన్స్ నందు జరిగిన చిరంజీవి మెడికల్ హాల్ నిర్వాహకులు మిర్యాల నగేష్ గారి కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## సింగరాజుపల్లి లో గ్రామస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

**దేవరుప్పుల జనవరి 25(వెలుతురు):**
దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ కొండ ఊర్మిల మల్లారెడ్డి, ఉపసర్పంచ్ జోగు అనిల్, మరియు వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో గ్రామస్థాయి వారి వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ హాజరై వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన్ కుమార్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, క్రమశిక్షణ మానసిక స్థైర్యం పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ ఊర్మిల మల్లారెడ్డి, ఉపసర్పంచ్ జోగు అనిల్, మహిళా సంఘం శ్రీవాణి అధ్యక్షురాలు అటికం మణమ్మ, వార్డ్ మెంబర్లు తాళ్ళపల్లి.వేణు, కొండ.అకిల్, పాలడుగు నవనీత,కొంగరి. జ్యోతి, ఆటికం. స్రవంతి, జోగు మల్లయ్య, జాటోత్ చంద్రయ్య, కొండ చిన్న మల్లారెడ్డి, వడ్లకొండ సోమయ్య, మడిపెల్లి యాదగిరి, కొమ్ము సత్తయ్య, జోగు స్వామి, గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు ఉత్సాహంగా తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25:**
మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ భద్రావతి భావనాఋషి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరైనారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి నాయకులు కోనూరు ముత్తయ్య, ఎడ్ల నరేందర్ రెడ్డి, లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25:**
మండలం లక్ష్మాపురం గ్రామా సర్పంచ్ పులిపలుపుల సునీత, వీరస్వామి కుమార్తె పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పల్లివాడ బోగారం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, కూనూరు సాయికుమార్. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తులవెంకన్న ఉప సర్పంచ్ నీల నరసింహ మాజీ ఉపసర్పంచ్ బత్తిని మహేష్ నాయకులు మామిళ్ళ కుమార్, వెంకటేశం, నాగరాజు, రవి, అశోక్, యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## నామాపురం గ్రామంలో కరెంటు సబ్స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**గట్టుప్పల్ వెలుతురు జనవరి 25:**
మునుగోడు నియోజకవర్గాన్నీ అనునిత్యం అభివృద్ధి కోరుకునే మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచనలో భాగంగా గత ఐదారు దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న కరెంటు లో వోల్టేజ్ కారణంగా మోటర్లు కాలిపోతూ కాలిపోతున్న కష్టాలను ఎదుర్కొంటూ వస్తున్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి అనేక సందర్భాలు తీసుకోవడంతో స్పందించిన రాజగోపాల్ రెడ్డి నామాపురం గ్రామానికి11/33 సబ్ స్టేషన్ మంజూరు చేయించినారు. ఆదివారం రోజున అశోక్ కుమార్ ఏడి మునుగోడు అదేవిధంగా గట్టుప్పల ఏఇ ప్రవీణ్ కుమార్ రెడ్డి నామాపురం సర్పంచ్ భీమనపల్లి రామయ్య లు స్థలపరిశీలన చేసినారు. త్వరలో మునుగోడు నియోజకవర్గం



శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులమీదుగా భూమిపూజ చేస్తారని అశోక్ కుమార్ కరెంటు డిపార్ట్మెంట్ మునుగోడు డిఇ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు యాదగిరి, బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాజుల యాదయ్య, వాడు సభ్యులు మద్ది నరసింహ కంచుకట్ల రాకేష్, సురిగి వెంకటేష్, జంపాల రమేష్ భీమనపల్లి లింగయ్య నడ్డి సంజీవ ఐతరాజు అంజయ్య ఆది అంజయ్య పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన వారికే టికెట్లు...!

- **పైరవీలకు తావులేదు.. వారసత్వానికి చోటులేదు**
- **ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది**
- **శివరాత్రి లోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి!**
- **మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి**



**ఖమ్మం వెలుతురు జనవరి 25:**
"మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బి-ఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుంచి తరలివచ్చిన పార్టీ ఇంచార్జీలు, ముఖ్య నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

### సర్వేల ఆధారంగానే ఎంపిక

టికెట్ల కేటాయింపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు. నా రక్తసంబంధీకులకు ఎవరికీ టికెట్లు ఇవ్వను. ఇప్పటికే రెండు మూడు బృందాలతో క్షేత్రస్థాయిలో సర్వేలు చేయిస్తున్నాం. ప్రజలు ఎవరినైతే ఆదరిస్తారో, ఎవరికైతే గెలిచే సత్తా ఉందో వారికే అవకాశం దక్కుతుంది. ఓటర్ల మనసు గెలుచుకున్న వారే అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు" అని పేర్కొన్నారు.

### రెచ్చగొడితే మోసపోవద్దు

పార్టీలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అసంతృప్తితో ఇతర పార్టీల వైపు చూడవద్దని మంత్రి సూచించారు. "అధికారంలో ఉన్నాం కాబట్టి అందరికీ ఏదో ఒక రూపంలో సముచిత స్థానం కల్పిస్తాం. కొందరిని కో-ఆప్షన్ సభ్యులుగా, మరికొందరికి నామినేటెడ్ పదవుల ద్వారా గౌరవిస్తాం. పార్టీని కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఎవరైనా రెచ్చగొడితే మోసపోవద్దు. అటువంటి వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది" అని హెచ్చరించారు.

### మోడల్ మున్సిపాలిటీగా చేయడమే లక్ష్యం

ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే తన లక్ష్యమని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15న శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### కార్యకర్తలే నా బలం

"మీరు నా కళ్ళు, చెవుల వంటి వారు. మీ కష్టమే నాకు గౌరవం. నేను ఎప్పుడూ కార్యకర్తలను విస్మరించను. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండే వారికే నా మద్దతు ఉంటుంది" అని మంత్రి పొంగులేటి ఉద్ఘాటించారు. అనంతరం ఒక్కో వార్డు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 'క్లీన్ స్వీప్' లక్ష్యంగా పనిచేయాలి

- **పార్టీ గెలుపే పరమావధిగా అందరూ సమన్వయంతో సాగాలి**
- **సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **ఇల్లందు నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

**ఖమ్మం వెలుతురు జనవరి 25:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మున్సిపల్ ముఖ్య నేతలు, ఆశావహులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

### త్వరలోనే ఎన్నికల నగారా

ఎన్నికల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం కానుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "వచ్చే నెల మధ్య నాటికి ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పుడే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

### పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక

టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల ఆమోదం, అభ్యర్థి యోగ్యత ఆధారంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ఆ నివేదికల ప్రకారమే బి-ఫామ్ ఇస్తామని వెల్లడించారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా అర్హులకే సీట్లు దక్కుతాయని భరోసా ఇచ్చారు.

### క్రమశిక్షణే ముఖ్యం.. అందరికీ సముచిత స్థానం

పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. "ఒకే వార్డులో ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటం



సహజం. కానీ బి-ఫామ్ ఒకరికే దక్కుతుంది. టికెట్ రాని మిత్రులు ఆందోళన చెందవద్దు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి, భవిష్యత్తులో కో-ఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా వారి రాజకీయ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాదే" అని హామీ ఇచ్చారు. పార్టీ లైన్ దాటకుండా, ప్రతి ఒక్కరూ అధికారిక అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### అభివృద్ధికి నిధుల వెల్లువ

"ఇల్లందు అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను కేటాయించాం. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపిస్తే, భవిష్యత్తులో మరింత భారీగా నిధులు తీసుకువచ్చి ఇల్లందు రూపురేఖలు మారుస్తా" అని మంత్రి వాగ్దానం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటానని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

- **చదువుకున్న పూర్వ విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలి.**
- **రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25:**
చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలను నేర్చుకుని సమాజానికి దోహదపడాలని రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్)లో 1974-1976 సంవత్సరాల 6, 7 పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక జీఆర్ఎం ఫంక్షన్ హాల్లో స్వర్ణోత్సవ వేడుకల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా 50 ఏళ్ల క్రితం చదివిన 60 మంది విద్యార్థులు ఒకే చోట చేరి ఉపాధ్యాయులు రామిని కైలాసం, గోదాసు అంజయ్యలను పూలమాలలు, శాలువాలతో సంతోషంగా సన్మానించారు. అదేవిధంగా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, కొమ్మాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి మార్కులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధన తీరు, ఆటలు నేర్పిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఆత్మీయ సమ్మేళనంలో



పాల్గొన్న అప్పటి ఉపాధ్యాయులు రాణి కైలాసం, గోదాసు అంజయ్య మాట్లాడుతూ అర్ధశతాబ్దం తర్వాత మీరంతా మమ్మల్ని సన్మానిస్తున్నారన్నారు. 80 ఏళ్లు దాటిన మనుమలు, మనవరాళ్లతో వృద్ధులైన మీ అందరినీ ఎలా సత్కరిస్తారో మాటల్లో చెప్పలేమని చెప్పారు.కొమ్మాయిగూడెం గామ సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ,ఉపాధ్యాయులు నేర్పిన విద్య వల్ల ఎంతో నేర్చుకుని రాజకీయాల్లోనూ రాణించి సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. పూర్వ విద్యార్థి గోదాసు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో విశ్రాంత వాణిజ్య పన్నుల అధికారి గోదాసు మల్లేశం, హైదరాబాద్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గోదాసు రవి, రిటైర్డ్ ఈఈ సురేందర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అయూబ్, బట్టే లక్ష్మణ్, ఎ .భద్రయ్య, జయసింహా రెడ్డి, డి ఇ బండ వెంకటేశ్వర్ రెడ్డి, బుట్టే విశ్వనాథం, రామన్, కొమ్ము బిక్షపతి,డి .మజర్,కాలేరు ఫన్నయ్య, ఎ.రమేష్, లోపాము చంద్రశేఖర్ మురళీధర్, భగవంతం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 25:**
నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మెడీ ప్లస్ మెడికల్ షాప్" ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.. ఈ సందర్భంగాఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదుగుతూ అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు లింగాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## వంగ మధుసూదన్ రెడ్డి అకాల మరణం తీవ్ర దిగబ్రాంతి కి గురిచేసింది

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ వంగ మధుసూదన్ రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి నాకు చాలా ఆత్మీయ మిత్రుడని ఆయన అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## పలివెల గ్రామంలో తెలుగు టీచర్ ని వెంటనే నియమించాలి

**- బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ**



**మునుగోడు వెలుతురు జనవరి 25:**
మునుగోడు మండలం పలివెల గ్రామంలో తెలుగు టీచర్ ని వెంటనే నియమించాలని ఆదివారంప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ గత నవంబర్ 2025 నుండి ఇప్పటివరకు తెలుగు టీచర్ లేకపోవడం చాలా బాధాకరమని వారన్నారు మూడు నెలల నుండి విద్యార్థులకు తెలుగు టీచర్ లేకపోవడం వలన ఎంతో ఇబ్బందులకు మనోవేదనకు గురవుతున్నారు అదే విధంగా బోర్డు ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున ఇంతవరకు టీచర్ని నియమించకపోవడం డిఈనిర్లక్ష్యం వలన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడేది పోయి విద్యార్థుల భవిష్యత్తు చెలగాటమాడుతున్న డిఈని వెంటనే నియమించకపోతే త్వరలో ఈ ఆఫీస్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కావున వెంటనే తెలుగు టీచర్ ని నియమించాలని కోరుతున్నాం లేనియెడల త్వరలోఎంఈఓ ఆఫీసు డిఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కి ఘన సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25:**
మండలంలోని తుమ్మలగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గర్దాసు విక్రమ్ ను ఇంద్ర పాలనగరం గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రాజన్న, రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యకమంలో సంఘం సభ్యులు పలుగుల శ్రీధర్, వెంకటేశం, యాదగిరి, రాము, గణేష్, ప్రతాప్, పుల్లయ్య, శ్రీకాంత్, మల్లేష్ మరియు మిగతా సంగం సభ్యులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాల పార్టీ సేవకు గుర్తింపు ఇవ్వాలి

**- 1వ వార్డు బీజేపీ అభ్యర్థిత్వం కోరుతున్న సుధీర్ భాండారి**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
భారతీయ జనతా పార్టీని నమ్ముకొని పార్టీ ఔన్నత్యం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని రాష్ట్ర ఓబీసీ మోర్చా సహాయ కార్యదర్శి సుధీర్ భాండారి పార్టీ అధిష్టానాన్ని కోరారు. పార్టీ కోసం గత రెండు దశాబ్దాలకు పైగా అధిష్టానం ఆదేశాలు, స్థానిక నాయకత్వం సూచనల మేరకు నిరంతరంగా సేవలందించానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జరగనున్న పురపాలక ఎన్నికల్లో పట్టణంలోని 1వ వార్డు నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే, వార్డులో ఘన విజయం సాధించి ఆ గెలుపును పార్టీ అధిష్టానానికి కానుకగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. 1వ వార్డులో భాగమైన ఆదర్శ్ నగర్, చిన్నారెడ్డి కాలనీ, దత్తగిరి కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ పని చేస్తున్నామని చెప్పారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, పార్టీ పటిష్టతే లక్ష్యంగా బూత్ స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు కార్యకర్తలను సమన్వయం చేస్తూ భారతీయ జనతా పార్టీని మరింత బలపరిచేందుకు పనిచేస్తున్నామని తెలిపారు. నిబద్ధతతో, క్రమశిక్షణతో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అవకాశం కల్పిస్తే బీజేపీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లగలదని సుధీర్ భాండారి అభిప్రాయపడ్డారు.

# బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుల భారీ చేరికలు

**- గంగాపూర్ గ్రామ రాజకీయాల్లో కీలక మలుపు...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండలం గంగాపూర్ గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గ్రామ సర్పంచ్ షాహదా బీ, ఉప సర్పంచ్ సుజాతతో పాటు పలువురు వార్డ్ మెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా స్థానిక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. వార్డ్ మెంబర్లు మొగలమ్మ, నాగలక్ష్మి, మలన్ బీ, గొల్ల యాదయ్య, బాబు మియా, సంజీవ్ కుమార్, పాషా, గోరేమియా, షకీల్, బస్వరాజ్, కిష్టప్ప తదితరులు ఆదివారం అధికారికంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మరియు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ల సమక్షంలో ఘనంగా జరిగింది. పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు, నాయకులకు ఎమ్మెల్యే, చైర్మన్ లు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమగ్ర అభివృద్ధి సాధించడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ప్రజల్లో అసంతృప్తి పెరగడంతోనే నాయకులు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, నరసింహ గౌడ్, తుమ్మన్పల్లి సర్పంచ్ సోహిల్, మాజీ సర్పంచ్‌లు బస్వరాజ్ పటేల్, ప్రభు పటేల్, నాయకులు సత్యం ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్ పాటిల్, ఉమేష్ పాటిల్, నజీమ్ పటేల్, మస్తాన్, ధనరాజ్, సామెల్, బక్కప్ప, నర్సింలు, గొల్ల అంజయ్య, బీరప్ప రమేశ్, మోసిన్, గోపాల్, సురప్ప, బాబు రావు, భీమ్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కామారెడ్డి అభివృద్ధి, మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం

**- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో భేటీ**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 25**
ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మార్గమధ్యలో కామారెడ్డి పట్టణం సిరిసిల్ల రోడ్డులోని దేశాయ్ బీడీ కంపెనీ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ గారితో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధి మరియు రాబోయే రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి కామారెడ్డి జిల్లా రైతాంగానికి వరప్రదాయిని అయిన ప్రాణహిత–చేవెళ్ల సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. జిల్లాలో సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన ఇతర అభివృద్ధి పనుల గురించి షబ్బీర్ అలీ మంత్రికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని నేతలు నిర్ణయించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని చర్చించారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ జివి రమణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు...

**కరీంనగర్ వెలుతురు జనవరి 25:**



కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ మాజీ కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డివిజన్లోని యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ఇట్టి క్రికెట్ పోటీలు నిర్వహించినట్టు ఉమారాణి వెంకటరమణ తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన జట్టులను ప్రోత్సహించడానికి బహుమతులను కూడా అందజేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.



# మాట కాదు.. మన మధ్యే ఉన్న మనిషి

**- 36వ వార్డులో ప్రజల నమ్మకంగా మారిన అప్పం శ్రవణ్....**









**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
ఎన్నికలు వచ్చాయంటే నాయకులు కనిపిస్తారుడ ఎన్నికలు వెళ్లిపోతే వాళ్ల జాడ ఉండదు. కానీ జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 36వ వార్డులో మాత్రం సంవత్సరాలుగా ప్రజల మధ్యే ఉంటూ, ఆపద వచ్చినప్పుడల్లా ముందుండే వ్యక్తిగా అప్పం శ్రవణ్ పేరు వినిపిస్తుంది. అందుకే ఈసారి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ వార్డు ప్రజల నుంచే బలంగా వస్తోంది.

అప్పం శ్రవణ్ ఎలాంటి హోదా లేకున్నా, ఒక సాధారణ బీజేపీ కార్యకర్తగా మొదలై ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పనిచేశారు. తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, పేద కుటుంబాల కష్టాలుఏ సమస్య వచ్చినా “ఎవరైనా చూస్తారా?” అని ఆలోచించకుండా ముందుగా శ్రవణ్ అక్కడ ఉంటారని స్థానికులు చెబుతున్నారు.

ప్రత్యేకంగా కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా సహాయం చేయడమే ఆయనకు అలవాటు. ఎవరి ఇంట్లో అనారోగ్యం వచ్చినా, ఎవరికైనా పరిపాలనా సమస్య ఎదురైనా, అధికారుల చుట్టూ తిరిగి పని జరిపించేందుకు శ్రమించిన సందర్భాలు అనేకం. అందుకే “అవసరంలో గుర్తొచ్చే పేరు అప్పం శ్రవణ్” అని వార్డు ప్రజలు అంటున్నారు.

ప్రత్యేకంగా కరోనా మహమ్మారి సమయంలో ఆయన చేసిన సేవలు రాజకీయాలకు మానవీయ అర్థాన్ని తీసుకొచ్చాయి. శాంతినగర్ ప్రాంతంలోని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, రైతుల నుంచి కూరగాయలు సేకరించి తక్కువ ధరలకు ప్రజలకు అందించడం, ఇంట్లోనే మాస్కులు కుట్టించి ఉచితంగా పంపిణీ చేయడంఇవన్నీ అధికారిక హోదా లేకుండానే చేసిన కార్యక్రమాలు. అంతేకాదు, కరోనా సమయంలో మృతిచెందినవారికి అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా మానవత్వానికి అర్థం చెప్పిన వ్యక్తిగా ఆయన నిలిచారు.

ఇలాంటి సేవలను కళ్లారా చూసిన ప్రజలు ఇప్పుడు ఆయనను నాయకుడిగా చూడాలనుకుంటున్నారు. “మా మధ్యే ఉండే వ్యక్తి, మా బాధలు తెలిసిన మనిషి”కి ఈసారి అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం 36వ వార్డులో విస్తృతంగా వినిపిస్తోంది. బీజేపీ పార్టీ జెండాను ఏళ్లుగా మోస్తూ, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తకు న్యాయం చేయాలన్న డిమాండ్ కూడా ప్రజల్లో వ్యక్తమవుతోంది.

అప్పం శ్రవణ్‌కు ఈసారి కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం లభిస్తే, అది కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదుడ ప్రజల నమ్మకానికి లభించే గుర్తింపుగా మారుతుందని స్థానికులు విశ్వసిస్తున్నారు. రాజకీయాలు మాటలతో కాదు, మనుషుల మధ్య నిలబడి చేసే సేవతోనే మారతాయని చెప్పే ఉదాహరణగా అప్పం శ్రవణ్‌ను వారు చూస్తున్నారు.

# కామారెడ్డి అభివృద్ధిని విస్మరించిన ఎం ఎల్ ఏ

**- ఓట్లు అడగడానికి వస్తే నిలదీయండి**

**- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 25**
కామారెడ్డి అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యేను నిలదీయాల్సిన సమయం వచ్చిందనీ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని 19, 42, 43, 48 మరియు 49వ వార్డులలో సుమారు రూ. 2.5 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్లు, సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణంతో పాటు, అమృత్ పథకం కింద తాగునీటి పైపులైన్ల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపిస్తే, కామారెడ్డిలో ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేశారనీ ప్రజల సమస్యలను పరిష్కరించడం కంటే రాజకీయ ప్రయోజనాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందనీ ప్రజా ప్రతినిధిగా అందరినీ సమదృష్టితో చూడాల్సింది పోయి, ఆయన కేవలం ప్రోటోకాల్ కులాలు, మతాలకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ వర్గాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారన్నారు. సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ఒక ఎమ్మెల్యేకు తగదనీ కేంద్రం నుండి నయాపైసా తేలేదు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, కామారెడ్డి పట్టణ అభివృద్ధికి అర్థ రూపాయి కూడా ఆయన తీసుకురాలేదన్నారు. తాను చేసిన పనులు, సాధించిన అభివృద్ధిని చూయించి ఓట్లు అడగాలి కానీ, అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారనీ ప్రజలు ఆయన డ్రామాలను గమనిస్తున్నారనీ ఓట్లు అడగడానికి వస్తే నిలదీయండి ఎన్నికల సమయంలో సొంత నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని గొప్పలు చెప్పారు. సొంత నిధులతో చేస్తా అన్న అభివృద్ధి ఎటు పోయిందో మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ప్రజలంతా ఆయనను నిలదీయండనీ పిలుపునిచ్చారు. మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపాలని ప్రజలు ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై మీటింగ్ లా...!

**- అనుమతులేలా ఇస్తారు..?**





**కరీంనగర్ వెలుతురు జనవరి 25:**
అల్గునూర్ రాజీవ్ రహదారి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం పై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అభ్యంతరం వ్యక్తం చేసారు. అల్గునూర్ చౌరస్తా లో ప్రజలకు సంక్షేమ కోసం గానీ,రాజకీయ పార్టీ ల అవసరాల కోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయితే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగుతుంది.ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది. అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు.ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యులపై నమోదు చేయడం జరుగుతుంది.ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా..? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్లపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ( వెలుతురు) జనవరి 25**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఉదయం 8 గంటలకు 77 వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, నూతన సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు,మాజీ జడ్ పి టి సి, మాజీ ఎం పి టి సి లు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మధు ఒక ప్రకటనలో కోరారు.



# రామ్ చరణ్ పెద్ది కోసం మృణాల్ ఠాకూర్ ఐటమ్ సాంగ్..?

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 25 :**
మెగా పవన్ స్టార్ రామ్ చరణ్ పెద్ది సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. రామ్ చరణ్ నుంచి సాలిడ్ హిట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలో పెద్దిగా గట్టిగ ఫోకస్ చేశాడు రామ్ చరణ్. ఈక్రమంలో పెద్ది సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దడం కోసం అన్ని వైపుల నుంచి ఆలోచిస్తున్నారు మేకర్స్. బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తున్న ఈసినిమాలో ఓ స్పెషల్ ఐటమ్ సాంగ్ ను కూడా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ సాంగ్ ను ఇప్పటి వరకూ ఎటువంటి స్పెషల్ సాంగ్ లో కనిపించని.. మృణాల్ ఠాకూర్ తో చేయించాలని అనుకుంటున్నారట.హిందీ సిరియల్స్ తో బాగా పేమస్ అయిన మృణాల్.. సీతా రామం’ సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ఆతరువాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ లాంటి సినిమాలతో టాలీవుడ్ లో దూసుకుపోయింది మృణాల్ ఠాకూర్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. పెద్ది సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ కోసం నిర్మాతలు మృణాల్ ఠాకూర్‌ను ఇప్పటికే సంప్రదించారని తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్ కావడంతో, ఈ అవకాశానికి మృణాల్ వెంటనే సానుకూలంగా స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఐటమ్ సాంగ్ సినిమాకు బాగా ఉపయోగపడేలా డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకోసం భారీగా కర్చుపెట్టబోతున్నారట కూడా. అద్భుతమైన సెట్స్‌లో, భారీ స్థాయిలో చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రత్యేక గీతానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ ట్యూన్‌ను సిద్ధం చేశారని టాక్.

## సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

# మొత్తం 113 మంది 'పద్మశ్రీ'ల జాబితా ఇదిగో!

**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**

కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన
వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు. కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.











పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..

1. ఎ.ఇ. ముత్తునాయగం – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి – కళలు – ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. – సామాజిక సేవ – కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ – వైద్యం – మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య – కళలు – గుజరాత్
6. అశోక్ ఖాడే – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ – క్రీడలు – పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ – క్రీడలు – మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి – కళలు – బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా – కళలు – మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) – కళలు – బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ – సామాజిక సేవ – జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుద్ధి తాటి – సామాజిక సేవ – ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ – సాహిత్యం, విద్య – ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ – కళలు – ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి – కళలు – తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా – కళలు – గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి – కళలు – రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) – కళలు – ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) – కళలు – తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – బీహార్
28. గూడూరు వెంకట్ రావు – వైద్యం – తెలంగాణ
29. హెచ్.వి. హండే – వైద్యం – తమిళనాడు
30. హాలీ వార్ – సామాజిక సేవ – మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) – కళలు – పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా – కళలు – అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ – క్రీడలు – పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ – సామాజిక సేవ – చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే – సామాజిక సేవ – మహారాష్ట్ర
36. జోగేష్ దేవరి – ఇతరాలు (వ్యవసాయం) – అస్సాం
37. జుజెర్ వాసి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ – కళలు – పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ – క్రీడలు – పుదుచ్చేరి
40. కె. రామసామి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ – సివిల్ సర్వీస్ – తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) – పబ్లిక్ అఫైర్స్ – అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ – సాహిత్యం, విద్య – మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ – కళలు – కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ – కళలు – హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి – సామాజిక సేవ – కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
49. కుమార్ బోస్ – కళలు – పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ – కళలు – జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా – సాహిత్యం, విద్య – రష్యా
53. మాధవన్ రంగనాథన్ – కళలు – మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా – సాహిత్యం, విద్య – ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ – సాహిత్యం, విద్య – ఢిల్లీ
58. మంగళా కపూర్ – సాహిత్యం, విద్య – ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ – కళలు – గుజరాత్
60. మోహన్ నగర్ – సామాజిక సేవ – మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ – సాహిత్యం, విద్య – త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా – సామాజిక సేవ – గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ – కళలు – అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ – కళలు – తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ – వైద్యం – లఢఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి – వైద్యం – తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి – కళలు – అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే – సాహిత్యం, విద్య – కర్ణాటక
70. ప్రతీక్ శర్మ – వైద్యం – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ – క్రీడలు – ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – హిమాచల్ ప్రదేశ్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ – వైద్యం – తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) – కళలు – తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి – సివిల్ సర్వీస్ – ఢిల్లీ
77. రబిలాల్ తుడు – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) – ఇతరాలు (వ్యవసాయం) – ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ – కళలు – మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ – కళలు – తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) – ఇతరాలు (పశు సంవర్ధన) – తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ – ఇతరాలు (రేడియో ప్రసారాలు) – ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) – వైద్యం – ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ – సాహిత్యం, విద్య – గుజరాత్
86. రోహిత్ శర్మ – క్రీడలు – మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ – సామాజిక సేవ – కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ – కళలు – నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ – ఇతరాలు (ఆధ్యాత్మికత) – పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర – కళలు – ఒడిశా
91. సరోజ్ మండల్ – వైద్యం – పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) – కళలు – మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
94. సవితా పునియా – క్రీడలు – హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ – సాహిత్యం, విద్య – జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి – సాహిత్యం, విద్య – కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ – ఇతరాలు (వ్యవసాయం) – మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – కర్ణాటక
99. శ్యామ్ సుందర్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో – కళలు – ఒడిశా
101. శివశంకరి – సాహిత్యం, విద్య – తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి – వైద్యం – కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ – సామాజిక సేవ – రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) – వాణిజ్యం, పరిశ్రమలు – కర్ణాటక
105. తగా రామ్ భీల్ – కళలు – రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య – కళలు – పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ – సామాజిక సేవ – అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం – కళలు – తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి – సాహిత్యం, విద్య – ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) – క్రీడలు – జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) – కళలు – మణిపూర్



# రాజ్యాంగమే మనకు మార్గదర్శి... రిపబ్లిక్ డే ముంగిట రాష్ట్రపతి ప్రసంగం

### గణతంత్ర దినోత్సవ పూర్వ సంధ్యలో జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి
### న్యాయం, సోదరభావమే గణతంత్రానికి పునాదులని స్పష్టం చేసిన ద్రౌపది ముర్ము
### దేశాభివృద్ధిలో మహిళలు, రైతులు, శాస్త్రవేత్తల పాత్రను కొనియాడిన రాష్ట్రపతి
### అంబేద్కర్ సందేశాన్ని, సాయుధ దళాల శౌర్యాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు
### రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే ప్రభుత్వానికి మార్గదర్శకమని ఉద్ఘాటన

**ఢిల్లీ వెలుతురు జనవరి 25:**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశం సిద్ధమవుతున్న వేళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. న్యాయం, సోదరభావం అనే రెండు కీలకమైన అంశాలను మన రాజ్యాంగం నిర్వచించిందని, అవే గణతంత్రానికి పునాదులని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనికత, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలు కీలక మైలురాళ్లను సృష్టిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ భద్రతకు కాపలా కాస్తున్న సాయుధ బలగాల శౌర్య పరాక్రమాలను కొనియాడుతూ, 'ఆపరేషన్ సిందూర్'ను ఆమె గుర్తుచేశారు. దేశ పురోభివృద్ధికి దోహదపడుతున్న రైతులు,




శాస్త్రవేత్తలు, వైద్యులు, సైనిక, పోలీసు సిబ్బంది, వ్యాపారవేత్తలు, యువత సేవలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఎన్నికలలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలతో పాటు సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లకు నివాళులర్పించిన కార్యక్రమాలను కూడా ఆమె ప్రస్తావించారు. భారత ప్రజాస్వామ్య క్యాలెండర్‌లో అత్యంత ముఖ్యమైన ఈ వార్షిక ప్రసంగం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరులకు చేరింది. ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ ప్రసంగాన్ని ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్‌తో పాటు అన్ని దూరదర్శన్ ఛానెళ్లలో ప్రసారం చేశారు. మొదట హిందీలో, ఆ తర్వాత ఆంగ్లంలో రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం, దూరదర్శన్ ప్రాంతీయ ఛానెళ్లు వివిధ ప్రాంతీయ భాషలలో ఈ సందేశాన్ని ప్రసారం చేశాయి. దీనివల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తమ మాతృభాషలో రాష్ట్రపతి సందేశాన్ని వినే అవకాశం కలిగింది. గణతంత్ర



భారతదేశం ఆవిర్భవించిన తొలి నాళ్ల నుంచి రాష్ట్రపతి ప్రసంగం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇది దేశ ప్రగతి, విజయాలు, సవాళ్లను సమీక్షించుకోవడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజునే మన దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్రంగా అవతరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రసంగం, జనవరి 26 వేడుకలకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందిస్తూ, ఐక్యత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది.